




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక








సంపుటి: 4 సంచిక: 74, పేజీలు - 08

శుక్రవారం, జులై 12, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


# పాత్రికేయ రాజకీయం

- జీరో బడ్జెట్ పాలిటిక్స్ - నాయకులకు ఓనమాలు నేర్పటం ఎందుకు.?
- సామాజిక సమన్యాయం - మహిళలకు 50శాతం భాగస్వామ్యం
- మాజీ ఐఏఎస్ ల సహకారం - మీం కూడా వెంట నడుస్తామంటున్న ఐపిఎస్ లు

(అనంచిన్ని వెంకటేశ్వరావు - ప్రముఖ పరిశోధన పాత్రికేయులు)

దేశ రాజకీయాలలో నూతన శకం ఆవిష్కరింపబడుతోంది. ఊహించని రీతిలో జర్నలిస్టు సమాజం రాజకీయాల వైపు అడుగులేస్తోంది. సామాజిక అసమానతలను పారద్రోలాలి. సమాజిక సమతుల్యత కాపాడబడాలి. సమాజహితం మీడియా నైజం. సమసమాజ నిర్మాణం మీడియా కర్తవ్యం. అలాంటి సమాజ నిర్మాణం మీడియా నుంచే తొలి అడుగు పడాలి. కాలరాయబడుతున్న హక్కులను కాపాడాలి. అణచివేతను ప్రశ్నించాలి. బావుకతను బరిబాతలో నిలబెట్టాలని చూసే వారిని తరిమేయాలి. హక్కుల సాధనకు కలం, గళం మళ్ళీ ఊపిరినందుకోవాలి. సమాజ రక్షణకు అడుగులు వేయాల్సి వుంది. అందుకోసం జర్నలిస్టులే నూతన ప్రజా స్వామ్య వేధికను ఆవిష్కరించుకోవాలి. కొత్త రాజకీయ వ్యవస్థ నిర్మాణం జరగాలి. రాజకీయాలను పునరావాస కేంద్రాలు చేసుకొని సమాజం మీద ఆధిపత్యం చేస్తున్న వారిని తరిమేయాల్సిన తరుణం రానే వచ్చింది. భవిష్యత్తు రాజకీయ నిర్మాణం జర్నలిస్టు నుంచే మొదలు కావాలి. కలమే మొదటి అడుగు వేయాలి. గళం ఆ బాటలో నడవాలి. నూతన చైతన్య వేదిక ఏర్పాటు కావాలి. ప్రజా దీప్తి వెలుగులు పంచాలి. స్వేచ్ఛ ఫరిడమిల్లాలి. స్వేచ్ఛా యుత వాతావరణం వెల్లివిరియాలి. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన సమయం వచ్చింది. సాంఘీక ధర్మాన్ని నిలబెట్టాల్సిన తరుణం ఆసన్నమైంది. అసమానతలు లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాల్సిన అవసరం ఏర్పడుతోంది. సామాజిక న్యాయం జరగాల్సిన అవశ్యం వుంది. మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు దక్కాల్సిన అవసరం ఉంది. సమాజ నిర్మాణం ఆగిపోతోంది. రాజకీయాలలో స్వార్థం రాజ్యమేలుతోంది. అనాగరిక పోకడ జడలు విప్పుతున్నాయి. నాగరిక సమాజానికి ముందర కాళ్లకు బంధం వేస్తున్నాయి. జడలు విప్పుతున్న వికృత కోణాలు వ్యవస్థను చీల్చి చెండాడుతున్నాయి. నమ్మకాల మధ్య అగాధాలు సృష్టించబడుతున్నాయి. వ్యక్తుల మధ్య, వ్యవస్థల మధ్య సమన్వయం లేక సమాజం కునారిల్లుతోంది. నైతికత అంతరించిపోతోంది. నైరాశ్యం ఆవహిస్తోంది. న్యాయం అందని ద్రాక్షగా మారిపోతోంది. అవకాశ వాదం పెచ్చరిల్లిపోతోంది. స్వార్థం విశృంఖలమైపోతోంది.

### జీరో బడ్జెట్ పాలిటిక్స్

డబ్బు మాత్రమే రాజ్యం ఏలుతున్న ప్రస్తుత పరిస్థితిల్లో అసలు డబ్బు లేకుండా 'జీరో బడ్జెట్ పాలిటిక్స్' ముందుకు సాగటమే ప్రథమ లక్ష్యం.

### నాయకులకు ఓనమాలు నేర్పటం ఎందుకు.?

అక్షరం ముక్క తెలియని 'నిశాని వెధవ'లకు తెలివితేటలు నేర్పేది స్థానిక పాత్రికేయులే.! అందులో ఎలాంటి సందేహం లేదు. అలాంటి వారు పదవుల అనంతరం చేసే అకృత్యాలు వేరు. అందుకే ఆ 'నిశాని వెధవ'ల నుంచి భరతమాతను రక్షిద్దాం. మనమే సమసమాజాన్ని నిర్మిద్దాం.

### సామాజిక సమన్యాయం

'అగ్ర వర్ణాలలో ఉన్న పేదలకు సైతం న్యాయం చేద్దాం. అందరికీ సమ న్యాయం చేద్దాం' అనే కొత్త కోణంలో సమన్యాయం ధ్యేయంతో ముందుకు సాగుదాం.

### మహిళలకు 50శాతం భాగస్వామ్యం

చెపుతున్న 33శాతానికి దిక్కు లేని నేటి సమాజంలో 'ఆకాశంలో సగం' అనేది కాదు వాస్తవ రాజకీయల్లోనూ సగం వారికి ఇవ్వాలనే కోణం అభినందనీయం. హర్షణీయం. ఇతరులకు మార్గదర్శనం.

### మాజీ ఐఏఎస్‌ల సహకారం

ఈ కొత్త విధానానికి 'మాజీ ఐఏఎస్'ల ఆశీర్వచనం ఆహ్వానించదగ్గ పరిణామం. వారి మార్గదర్శనంలో ముందుకు వెళ్తామని ఓ భావన అనిర్వచనీయం.

### మీం కూడా వెంట నడుస్తామంటున్న ఐపిఎస్‌లు

ఇక మాజీ ఐపీఎస్ ల దృక్కోణం కూడా తోడయింది. నిస్వార్థ రాజకీయులకు తాము కూడా అండగా ఉంటామన్న వారి మాటలు తూటాలే.!

### సంప్రదించండి

జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిజాయితీగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అండగా ఉండాలనుకునే వారందరూ అందుబాటులోకి రాగలరు. ధన్యోస్మి.

# జులై మూడో వారంలో నీట్ కౌన్సిలింగ్

- రీటెస్ట్ నిర్వహించే ప్రసక్తేలేదన్న కేంద్రం
- నీట్ యూజీ ప్రశ్నాపత్రం లీక్ అయినట్టు ఆరోపణలు
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన పలువురు అభ్యర్థులు
- కౌన్సిలింగ్ నాలుగు దశల్లో నిర్వహణకు కేంద్రం ప్రణాళిక

6లో




# బీఆర్ఎస్ బుజ్జగింపులు విఫలం

- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

6లో



## 2026 కల్లా అందుబాటులోకి

# భోగాపురం ఎయిర్ పోర్టు

### డెడ్ లైన్ ఫిక్స్ చేసిన చంద్రబాబు

అమరావతి (ప్రశ్న న్యూస్) 2026 కల్లా భోగాపురం విమానాశ్రయం ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఎయిర్ పోర్టు పనులుపై భోగాపురంలో కాంట్రాక్టర్లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధుల డ్యూ డేట్ లోపు కడతామంటూ చెప్పబోయారు. అలా కాదని ఖచ్చితంగా డేట్ చెప్పాలన్నారు. ఆ మేరకు పనులు పూర్తి చేయాల్సిందేనన స్పష్టం చేశారు.

### ఉత్తరాంధ్రకు గ్రోత్ ఇంజన్‌గా భోగాపురం ఎయిర్ పోర్టు

భోగాపురం విమానాశ్రయం పూర్తైతే ప్రారంభంలోనే 48లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు ఉన్నారు. ఉత్తరాంధ్రకు బోగాపురం గ్రోత్ ఇంజిన్ అవుతుందన్నారు. భోగాపురం విమానాశ్రయానికి తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అనుమతులు వచ్చాయని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర యువత



ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం ఉండకుండా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నారు.

### ఉత్తరాంధ్ర యువత వలస పోకుండా పరిశ్రమలు తీసుకు రావాల్సి ఉందన్న చంద్రబాబు

గత సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి ఉత్తరాంధ్ర అద్భుత విజయాన్ని అందించిందని అందువల్లే జిల్లా పర్యటనల్లో భాగంగా తొలుత ఉత్తరాంధ్రకే వచ్చానన్నారు.

6లో

## పల్లెటూర్లలో రోడ్లకు

# ఇక మహర్దశ

- ఏపీలో రోడ్ల సమస్యలపై పవన్ కళ్యాణ్ ఫోకస్
- పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఏఐఐబీ ప్రతినిధులతో సమీక్ష
- 7213 కిమీ రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశాలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుభవార్త వినిపించారు. ఇచ్చిన హామీని నిలబెట్టేందుకు సిద్ధమయ్యారు. ఏళ్లుగా ఇబ్బంది

6లో

# తెలంగాణ ఆదాయంపై టార్గెట్‌లు

- ఇకపై ప్రతినెలా రివ్యూ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్టానికి ఆదాయం తెచ్చిపెట్టే విభాగాలన్నీ నిర్ణీత వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆదాయం పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పన్నుల ఎగవేత లేకుండా అన్ని విభాగాలు కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ప్రతి విభాగం నెలవారీగా లక్ష్యాలను తయారు చేసుకోవాలని, ఎప్పటికప్పుడు సాధించిన పురోగతిని బేరీజు వేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆదాయం తెచ్చి పెట్టే వనరులపై, పన్నుల వసూళ్లపైన అధికారులు నిక్కచ్చిగా ఉండాలని ఆదేశించారు. సంబంధిత విభాగాన్ని



అవసరమైతే పునర్ వ్యవస్థీకరించుకోవాలని, ఆదాయం రాబట్టేందుకు వీలైనన్ని సంస్కరణలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, రవాణా విభాగాల అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో గురువారం (జూలై 11) సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు సంబంధిత శాఖల అధికారులు

6లో

# తెలంగాణకు మరో అమెరికా దిగ్గజం

- భారీ పెట్టుబడికి సిద్ధమైన 'మైక్రోలింగ్ నెట్‌వర్క్స్'
- పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో మైక్రోలింక్ నెట్‌వర్క్స్ క్లస్టర్
- 500 కోట్లతో మూడేళ్లలో క్లస్టర్ ప్రారంభం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణకు భారీ పరిశ్రమలు వస్తూనే ఉన్నాయి. ఇప్పటికే పలు దిగ్గజ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టగా ఇప్పుడు అమెరికా టెలికమ్యూనికేషన్స్ దిగ్గజం మైక్రోలింక్ నెట్ వర్క్స్ కూడా తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తోంది. రూ.500 కోట్ల పెట్టుబడితో

6లో

# బండి సంజయ్‌కి కేటీఆర్ లేఖ

## - లేఖపై బండి సంజయ్ కౌంటర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కోరారు కేటీఆర్. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వమే అధికారంలో ఉన్నందున ప్రధాని మోడీని



ఒప్పించి సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకొచ్చే బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత పదేళ్లుగా కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని, ఈ ప్రాంత ఎంపీగా ఐదేళ్ల క్రితం ఎన్నికయ్యారని, అయినా నేతన్నలకు ప్రతిసారి నిరాశే ఎదురైందని లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ తీసుకొచ్చేందుకు గత పదేళ్లుగా

6లో

## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై

# ఎలాంటి ఆందోళన వద్దు

## - ప్రైవేటీకరణ ప్రసక్తే లేదన్న కేంద్రమంత్రి




విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) విశాఖ స్టీల్ ప్లాంట్‌ను రక్షించడం తమ బాధ్యత అని ప్లాంట్ మూతపడుతుందనే ఆందోళన వద్దని కేంద్ర పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి అన్నారు. విశాఖ పర్యటనలో భాగంగా ఆయన

6లో

# ఎమ్మెల్యేల ఆకర్ష్‌లో కాంగ్రెస్‌తో పోటీకి నో

## - బీజేపీ ప్లాన్ వేరే ఉందా.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ అతి పెద్ద టాపిక్. కాంగ్రెస్ పార్టీ ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ నేతలు ఆకర్షితులవుతున్నారు. మొత్తం రాజకీయం ఈ రెండు పార్టీల మధ్యే సాగుతోంది. కానీ మరో కీలకమైన పార్టీగా ఉన్న భారతీయ జనతా పార్టీ ఈ ఆకర్ష్ రాజకీయాల్లోకి రావడం లేదు. మామూలుగా అయితే ఆపరేషన్ కమల్ ప్రారంభించి గ్రౌండ్ ను దున్నేయాల్సిన బీజేపీ సైలెంట్ గా ఉండిపోతోంది. పిలిచినా ఎవరూ రారని సైలెంట్ గా ఉంటున్నారా లేకపోతే కీలక నేతలకు కేంద్ర మంత్రి పదవులు రావడం. ఇతర నేతలకు రాష్ట్ర స్థాయిలో చేరికలకు ప్రయత్నించే బాధ్యతలు కూడా ఇవ్వకపోవడంతో ప్రయత్నించడం లేదా అన్నది సస్పెన్స్ గా మారింది. అయితే తెలంగాణ రాజకీయ పరిణామాల పట్ల పూర్తి స్పష్టతతో ఉన్న బీజేపీ కేంద్ర పార్టీ పెద్దలు ఎలాంటి దూకుడు అవసరం లేదని చెప్పినట్లుగా తెలుస్తోంది. పార్టీలో చేరికలపై పెద్దగా దృష్టి పెట్టాల్సిన అవసరం లేదని సంకేతాలు ఇచ్చిందంటున్నారు. ఎందుకని.?

### - బీఆర్ఎస్‌ను ఖాళీ చేసే ప్రయత్నాల్లో కాంగ్రెస్

భారత రాష్ట్ర సమితిలో ఇప్పుడు ఎవరు ఎప్పుడు పార్టీ వీడిపోతారోనన్న టెన్షన్ ఉంది. అలాగే కాంగ్రెస్ పార్టీలో ఎవరు ఎప్పుడు వచ్చి చేరిపోతానన్న టెన్షన్ ఉంది. అక్కడ వెళ్లిపోతారని బాధ అయితే ఇక్కడ చేరుతారన్న బాధ కూడా ఉంది. కేసీఆర్ ఫామ్ హౌస్ లో మీటింగ్ పెట్టి పార్టీ నేతలకు భరోసా ఇస్తున్నారు. భవిష్యత్ మనదేనని చెబుతున్నారు. కానీ ఆ సమావేశాలకు వెళ్లిన వారు కూడా పార్టీ మారిపోవడానికి దారులు వెదుక్కుంటున్నారు. ఎమ్మెల్సీలు కూడా అదే చేస్తున్నారు. అయితే ఇక్కడ ట్విస్టేమిటంటే ఒక్కరంటే ఒక్క ఎమ్మెల్యే రానీ ఎమ్మెల్సీ కానీ బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న బీజేపీ వైపు చూడటం లేదు. అంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారు. కాంగ్రెస్ కు తెలంగాణలో పవర్ ఉండవచ్చు కానీ బీజేపీకి కేంద్రంలో పవర్ ఉంది. అయినా బీజేపీ వైపు చూడటం లేదు. ఎమ్మెల్యేలను చేర్చుకునేందుకు బీజేపీ కూడా ఆసక్తి చూపిస్తుంది. అందులో సందేహం ఉండదు. ఎమ్మెల్యేల చేరిక అంటే పార్టీకి బలమే. ఎమ్మెల్యేతో పాటు క్యాడర్ కూడా వస్తుంది. బీజేపీకి ఇప్పుడు ద్వితీయ శ్రేణి నేతల బలం అవసరం. కానీ అవకాశం దొరికినా మొత్తం ఎమ్మెల్యేలను కాంగ్రెస్ కు వదిలేస్తోంది కానీ.. తమ పార్టీలో చేర్చునేందుకు మాత్రం ప్రయత్నించడం లేదు.

### - ఎమ్మెల్యేలను చేర్చుకునేందుకు బీజేపీ నాట్ రెడీ

పార్టీలో చేరుతామని వస్తే బీజేపీ ఎవరినైనా చేర్చుకుంటుందేమో కానీ కాంగ్రెస్ తరహాలో ప్రయత్నాలు మాత్రం చేయడం లేదు. చేరుతామని వచ్చే వారి విషయంలో మాత్రం ముందుకెళ్లాలని అనుకుంటున్నారు. కానీ రాజీనామాలు చేయాలని షరతు పెడతామని బండి సంజయ్ ప్రకటించారు మరో వైపు తెలంగాణ బీజేపీలో ఓ కీలక నేత కాంగ్రెస్ లోకి పోయేవారిని ఆపేందు . బీజేపీలోకి రావాలని లేకపోతే బీఆర్ఎస్ లోనే ఉండాలని హెచ్చరికలు చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. కానీ ఎమ్మెల్యేలు మాత్రం భయపడటం లేదు. బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్ ప్రయోగిస్తే ఒకరిద్దరు ఎమ్మెల్యేలతో సరి పెట్టుకోరు భారీ స్థాయిలో చేయాలనుకుంటారు. అయితే తెలంగాణలో గతంలో చేసిన ప్రయత్నాలు పూర్తి స్థాయిలో బెడిసికొట్టడంతో ఈ సారి పెద్దగా ఆసక్తి చూపించడం లేదని తెలుస్తోంది. ఎదురు దెబ్బలు తినడం కన్నా జరుగుతున్న రాజకీయాన్ని చూసి సరైన సమయంలో ఎంటర్ అవ్వాలని అనుకుంటూ ఉండవచ్చు. అందుకే కేంద్ర పెద్దలు కూడా పెద్దగా ప్రయత్నించవద్దని సంకేతాలు ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

### - బీఆర్ఎస్ బలహీనపడితే బీజేపీకే లాభం

బీజేపీ సైలెంట్ గా ఉండటానికి మరో కారణం కూడా ఉందని అనుకోవచ్చు. ఎంత మంది బీఆర్ఎస్ లో చేరినా అది బీజేపీకే లాభం. ఎందుకంటే బీఆర్ఎస్ ఎంత బలహీనం అయితే బీజేపీకి అంత లాభం అని రాజకీయం తెలిసిన వారికి ఎవరికైనా అర్థం అవుతుంది. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో ఈ విషయం నిరూపించింది. బీజేపీ బలహీన పడిన ప్రతి చోటా ఆ పార్టీ డిపాజిట్లు కోల్పోయిన ప్రతీ చోటా బీజేపీ గెలిచింది. అందుకే



బీఆర్ఎస్ ను ఫినిష్ చేసే బాధ్యత రేవంత్ రెడ్డి తీసుకుంటే మాకు అంత కంటే ఎక్కువ ఏమి కావాలన్న అభిప్రాయంలో ఉన్నట్లుగా కనిపిస్తోంది. దరి దాపుల్లో ఎన్నికలు లేవు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించినా బీజేపీ చేయగలిగింది చేస్తుంది. అందులో ఎలాంటి ఫలితాలు వచ్చినా అవి వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై ఎలాంటి ప్రభావం చూపవని ఇప్పటికే రికార్డులు చెబుతున్నాయి. అందుకే కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ ను ఫినిష్ చేసే బాధ్యత తీసుకుంటే పరోక్షంగా ఏమైనా సాయం చేసేందుకైనా రెడీగా ఉంటుంది కానీ అడ్డుకునే అవకాశాలు మాత్రం ఉండవని అనుకోవచ్చు.

### - కేసీఆర్ బీజేపీతో కలుస్తారనే అంచనాలు

బీజేపీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరకపోవడానికి బీఆర్ఎస్ వైపు నుంచి పెద్దగా ఆసక్తి చూపించకపోవడానికి మరో కారణం కూడా ఉందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. అదే కేసీఆర్ కొన్నాళ్ల తర్వాతైనా బీజేపీతో కలుస్తారన్న నమ్మకం. కేసీఆర్ ఇప్పటికే ప్లాన్ బీ రెడీ చేసుకున్నారని అది బీజేపీ పంచన చేరడమేనని జోరుగా ప్రచారం జరుగుతోంది. అదే నిజం అయ్యే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఇప్పుడు బీజేపీలో చేరినా ప్రాబ్లమేనని ఎమ్మెల్యేలు భావిస్తూ ఉండవచ్చు. అదే కారణంగా ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్ని చేర్చుకుని ప్రయోజనం ఏమిటని వారు కూడా అనుకుంటూ ఉండవచ్చు. మొత్తంగా బీజేపీ బిందాస్ రాజకీయం చేస్తుందని అనుకోవచ్చు. తెలంగాణలో ప్రస్తుతం ఏ సమస్యలూ లేని పార్టీ బీజేపీనే. కాంగ్రెస్, బీఆర్ఎస్ యుద్ధంలో ఎవరు బలహీనపడిపోతే వారి బలం తమకే దక్కుతుందని బీజేపీకి అర్థమైపోయింది.

# వాడ బలిజ సేవా సంఘం వెంకటాపురం మండల అధ్యక్షులుగా బొల్లె సునీల్







నూగురు వెంకటాపురం(ప్రశ్న న్యూస్ ) ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకి వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అధికారికంగా మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది అనంతరం వెంకటాపురం మండలం తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి వాడ బలిజ కులస్తులు ఈ ప్రాంతంలో ఎదుర్కొన్నటువంటి సమస్యలు మరియు హక్కులపై మెమోరాండం సంబంధిత తాసిల్దార్ కి అందజేశారు మరియు వెంకటాపురం మండలం సి ఐ బండారి కుమార్ ని కలిసి రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో సాల్వతో సత్కరించి సన్మానించారు ఈ ప్రాంతంలో వాడ బలిజ కులస్తుల స్థితిగతులపై వివరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవ సంఘం అధ్యక్షులు డర్ర దామోదర్, రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గగ్గురి రమేష్ , వాజేడు మండల అధ్యక్షులు గార నాగార్జున, ఉపాధ్యక్షులు సుగంధపు సాంబశివరావు, కార్యదర్శి బోగట విజయ్ కుమార్, జిల్లా నాయకులు ఉప సర్పంచ్ బొల్లె మల్లికార్జున్, డేక్క శేఖర్, ఉపాధ్యక్షులు కొప్పుల వెంకటేశ్వర్లు , బొల్లె సంటి , గార ఆదినారాయణ, డర్ర రవి, టౌన్ ప్రెసిడెంట్ శేషాద్రి, యూత్ ప్రెసిడెంట్ బొల్లె ముత్యాలరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వాదం సుధాకర్ , కోశాధికారి బొల్లె సారయ్య,అధికార ప్రతినిధి బాణారి సమ్మయ్య, ముఖ్య సలహాదారు ఎక్కబోయిన సీతయ్య గారు, జిల్లా కమిటీ సభ్యులు బద్ది ఆదినారాయణ, ఎరాల శ్రీరాములు, ఎర్రాల కన్నయ్య, రమేష్ సాంబశివరావు, పోతురాజు, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు

# నారా బ్రాహ్మణికే టీటీడీపీ పార్టీ పగ్గాలు.?

- కోడలికి తెలంగాణ బాధ్యతలు అప్పగించనున్న చంద్రబాబు
- సుముఖత తెలిపిన నారా లోకేష్, బాలకృష్ణ
- త్వరలోనే తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామకం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఇటీవల జరిగిన ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు పొత్తు పెట్టుకుని ఈ ఎన్నికల్లో పోటీ చేశాయి. వేరే పార్టీలతో సంబంధం లేకుండానే టీడీపీ సింగిల్‌గానే 135 స్థానాల్లో విజయం సాధించి అధికారం చేపట్టింది. ఏపీలో పార్టీ విజయం సాధించడంతో తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీని గాడిలో పెట్టాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. దీనిలో భాగంగానే సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఆయన ఇటీవలే హైదరాబాద్‌కు విచ్చేశారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి చంద్రబాబు తెలంగాణలో అడుగుపెట్టడంతో పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. చాలాకాలం తర్వాత ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న చంద్రబాబు తెలంగాణ నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. తెలంగాణలోనూ పార్టీని మళ్లీ ట్రాక్ మీదకు తీసుకువస్తానని తెలంగాణ తెలుగు తమ్ముళ్లకు ఆయన భరోసా ఇచ్చారు. తెలంగాణలో మూలకు పడిన సైకిల్‌ను తిరిగి రేస్‌లో తెచ్చేందుకు చంద్రబాబు మాస్టర్ స్కెచ్ వేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగానే తెలంగాణలో పార్టీని ముందుకు తీసుకువెళ్లడానికి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. పార్టీ శ్రేణులను ఒక్కతాటిపైకి తీసుకువచ్చి పరుగులు పెట్టించే బాధ్యతను తన కోడలికి అప్పగించబోతున్నారని తెలంగాణ టీడీపీలో వినిపిస్తోంది. బ్రాహ్మణిని టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించే ఆలోచనలో ఉన్నారని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. నారా లోకేష్ ఏపీలో మంత్రిగా ఉండటంతో, తెలంగాణ బాధ్యతలను బ్రాహ్మణికి ఇవ్వడమే సమంజసమని బాబు ఆలోచనగా తెలుస్తోంది. మొదట వేరే వ్యక్తికి తెలంగాణ బాధ్యతలు అప్పగించాలని భావించినప్పటికి ఇప్పుడున్న పరిస్థితుల్లో పార్టీ బాధ్యతలు నారా బ్రాహ్మణికి ఇవ్వడమే కరెక్ట్ అని , ఆమెకు పగ్గాలు ఇస్తేనే టీడీపీకి పునర్వైభవం వస్తోందని చంద్రబాబు ఆలోచించారట. ఈక్రమంలోనే వ్యూహాత్మకంగా నారా బ్రాహ్మణి తెర మీదకు తీసుకువచ్చినట్టు తెలుస్తోంది. పార్టీని పునరేకీకరణ చేసేందుకు బ్రాహ్మణికి కీలక రోల్ ఇవ్వాలని చూస్తున్నారని తెలుస్తోంది. ఇందుకు నారా లోకేశ్, బాలకృష్ణ సైతం సుముఖత వ్యక్తం చేశారని, ప్రస్తుతం ఇదే విషయంపై తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. ఈ నెల 19న చంద్రబాబు మళ్లీ హైదరాబాద్‌కు రానున్నారు. ఆ సమయంలో నారా బ్రాహ్మణికి పార్టీ బాధ్యతల గురించి చంద్రబాబు నాయకులతో చర్చించే అవకాశం కనిపిస్తోంది.



# భర్తను చంపించిన భార్య

**ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటుచేసుకుంది. హత్యవెనుక దాగిఉన్న విస్తుపోయే నిజాలు పోలీసు విచారణలో ఒక్కొక్కటిగా ఆలస్యంగా బయటికొచ్చాయి. డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహ్మాన్ తెలిపిన వివరాల ప్రకారం..కొత్తగూడెం పట్టణం గౌతంపూర్ కాలనీకి చెందిన అరికె రమేశ్ ఆటోడ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అదే ఏరియాలో నివాసం ఉంటోన్న సాహు ఈశ్వర్‌కుమార్ (38) భార్య ఎండీ రెహానాతో కొన్నాళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. అది కాస్తా వివాహేతర సంబంధానికి దారితీసింది. కొన్నాళ్ల క్రితం రెహానా భర్త ఈశ్వర్ కుమార్‌కు తెలిసి.. భార్యను నిలదీశాడు. ఈ విషయమై దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతూ ఉండేవి. మరోవైపు రమేష్‌ను కూడా ఆ ఏరియా నుంచి తరిమేయాలనుకున్న ఈశ్వర్ అతని గురించి ఆరా తీశాడు. అ క్రమంలో రమేష్ సింగరేణి క్వార్టర్‌లో అక్రమంగా నివసిస్తున్నట్లు తెలుసుకుని, అతన్ని అక్కడ్నుంచి పంపించేయాలని నిశ్చయించుకున్నాడు. కొందరు స్థానికులతో కలిసి సింగరేణి అధికారులకు రమేష్‌పై ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన అధికారులు రమేశ్ కుటుంబాన్ని క్వార్టర్స్ నుంచి ఖాళీ చేయించారు.మరోవైపు భర్త ఈశ్వర్ కుమార్ వేధింపులు తాళలేక రెహానా తన ప్రియుడు రమేశ్‌కు చెప్పింది. దీంతో ఇద్దరూ కలిసి ఎలాగైనా ఈశ్వర్ అడ్డు తొలగించుకోవాలని నిశ్చయించుకున్నారు. అతడితో కలిసి భర్త హత్యకు పథకం పన్నింది. ఈ క్రమంలో జులై 6న ఈశ్వర్ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అతనిపై రమేశ్, అతడి బంధువు బట్టు చందు కత్తులతో దాడిచేశారు. ఇదే సమయంలో ఎవరూ తమ ఇంటివైపు రాకుండా రెహానా ఇంటిబయట కాపలా కాసింది. గతంలో ఇల్లు ఖాళీ చేయించాడనే కక్షతోనే రమేష్ ఈ ఘాతుకానికి పాల్పడినట్లు స్థానికులు, కుటుంబ సభ్యులను నమ్మించింది. కత్తిపోట్లకు గురైన ఈశ్వర్‌ను వెంటనే ఖమ్మంలోని ఓ ఆసుపత్రిరి తరలించగా.. అతడు అక్కడ చికిత్స పొందుతూ మరుసటి రోజు మృతి చెందాడు. దీనిపై టూటౌన్ సీఐ రమేశ్‌కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా హతుడి భార్యపై అనుమానం వచ్చి ఆమెను విచారించగా మొత్తం కుట్ర బయటపడింది. రెహానాతోపాటు రమేష్, అతడి బంధువును పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రమేష్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

# స్థానిక సంస్థలకు మొదటి విడతగా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.250 కోట్లు విడుదల

- సియం ఎన్నికల వాగ్దానంలో భాగంగా నిధులు విడుదల
- రాష్ట్ర ఆర్థికమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పయ్యావుల కేశవ్.

**అమరావతి :** రాష్ట్రంలోని వివిధ స్థానిక సంస్థలకు మొదటి విడతగా 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.250 కోట్లను విడుదల చేస్తూ రాష్ట్ర ఆర్థిక,ప్రణాళిక,వాణిజ్య,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తన మొదటి సంతకం చేశారు.ఈమేరకు గురువారం రాష్ట్ర సచివాలయం రెండవ భవనంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య పూజా కార్యక్రమాల అనంతరం మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

ఈసందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ స్థానిక సంస్థలకు మొదటి విడతగా 15 ఆర్థిక సంఘం నిధులు రూ.250 కోట్లను విడుదల చేస్తూ దస్త్రంపై తొలి సంతకం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వివిధ గ్రామ పంచాయితీలకు మొదటి విడతగా 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్,కార్యదర్శులు డా.కెవివి. సత్యనారాయణ,జానకి, వినయ్ చంద్,చీఫ్ కమీషనర్ స్టేట్ ట్యాక్సెస్ గిరిజా శంకర్ ఆర్థిక శాఖ స్పెషల్ సెక్రటరి కె.ఆదినారాయణ,డైరెక్టర్ ట్రెజరీస్ మోహన్ రావు,ఎపి జిఎల్ఐ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు మంత్రి వర్యులకు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఇంకా ఈకార్యక్రమంలో పలువురు సంబంధిత శాఖల అధికారులు,ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం స్మగ్లింగ్‌లో ఐదుగురు ఐపీఎస్‌లు

## - మంత్రి నాదెండ్ల సంచలన ప్రకటన

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడ పోర్టు నుంచి పెద్ద ఎత్తున బియ్యం స్మగ్లింగ్ జరిగిందని గతంలో టీడీపీ, జనసేన పార్టీలు చేసిన ఆరోపణలకు ఇప్పుడు బలమైన ఆధారాలు లభిస్తున్నాయి. పౌరసరఫరాల మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి దూకుడుగా అక్రమాలను వెలికి తీస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్ తాజాగా కీలక ప్రకటన చేశారు. కాకినాడ నుంచి జరిగిన బియ్యం స్మగ్లింగ్‌లో ఐదుగురు ఐపీఎస్‌ల పాత్ర ఉన్నట్లుగా తనకు సమాచారం వచ్చిందన్నారు. ఒక్క కాకినాడలోనే 43వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశామంటే ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఎంత భారీ స్థాయిలో అక్రమాలు జరిగి ఉంటాయో ఊహించడం కష్టమన్నారు. అధికారులు రాత్రింబవళ్లు సోదాలు నిర్వహిస్తున్నారు. మొత్తం బియ్యం స్కాం గుట్టు రట్టు చేస్తామని ప్రకటించారు.

### - బియ్యం స్మగ్లింగ్ అంతా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి కనుసన్నల్లో జరిగిందని అనుమానం

బియ్యం స్మగ్లింగ్‌లో ప్రధాన పాత్ర కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిదన్న ఆరోపణలు ఉన్నాయి. కాకినాడ పోర్టును ఆయన గుప్పిట్లో పెట్టుకున్నారని చెబుతున్నారు. అదే సమయంలో ఏపీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కు ద్వారంపూడి తండ్రే అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ క్రమంలో ఐదేళ్ల పాటు పేదలకు ఇవ్వాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టించి ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేశారని భావిస్తున్నారు. కాకినాడలోనే ఎమ్మెల్యేకు చెందిన వివిధ గోడౌన్లలో సోదాలు నిర్వహించి పెద్ద ఎత్తున బియ్యాన్ని సీజ్ చేశారు.

### - స్మగ్లింగ్‌కు సహకరించిన ఐదుగురు ఐపీఎస్ అధికారులు

ఈ వ్యవహారంపై ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఇంకా ఏమీ మాట్లాడలేదు. గతంలో చేసిన స్మగ్లింగ్‌కు అధికార సహకారం పూర్తి స్తాయిలో ఉందని స్మగ్లింగ్ బియ్యాన్ని గ్రీన్ చానల్ ద్వారా తరలించేవారన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారుల సహకారం లేకపోతే ఇంత భారీ స్థాయిలో అక్రమాలు జరగవని ఐదుగురు ఐపీఎస్ అధికారులు ఈ స్కాంలో భాగమయ్యి, పూర్తి స్థాయిలో సహకరించి దానికి తగ్గట్లుగా ఫలితం పొందారని చెబుతున్నారు. దీనిపై ఇప్పటికే అధికార వర్గాల్లో గుసగుసలు ఉన్నాయి. ఇప్పుడు మంత్రి నాదెండ్ మనోహర్ నేరుగా ప్రకటించడంతో ఇక ఆ ఐదుగురు ఐపీఎస్ అధికారులపై కేసులు నమోదు చేయడం ఖాయమన అంచనా వేస్తున్నారు.

### - పౌరసరఫరాల శాఖలో మొత్తం స్కాంను వెలికి తీస్తున్న నాదెండ్ల

పౌరసరఫరాల శాఖలో జరిగిన మొత్తం స్కాములన్నీ కొత్త మంత్రి బయటకు తీయిస్తున్నారు. పేదలకు పంపిణీ చేసే నిత్యావసర వస్తువుల ప్యాకెట్లలో బరువు తక్కువ ఉండటం కూడా గుర్తించారు. కాంట్రాక్టర్లు అధికారులు కుమ్మక్కయి ప్రజాధనాన్ని పెద్ద ఎత్తున స్వాహా చేశారని నిగ్గు తేలుస్తున్నారు.



మంత్రి నాదెండ్ల దూకుడతో పౌరసరఫరాల శాఖలో చక్రం తిప్పిన వారు తంటాలు పడుతున్నారు. తమ స్కాములు ఎక్కడ బయటపడతాయోనని ఆందోళన చెందుతున్నారు.

# ఉత్తరాంధ్రలో చంద్రబాబు పర్యటన

**విశాఖపట్నం** ఉత్తరాంధ్ర ప్రజలు భారీ ఎన్డీయే కూటమిని మెజారిటీతో గెలిపించార న్నారు సీఎం చంద్రబాబు. రాజకీ యాల్లో విర్రవీగిన వారికి ప్రజలు తగిన శిక్ష వేశారని చురకలు అం టించారు. రాష్ట్రం నిలదొక్కుకోవ డానికి తమ బాధ్యత తాము నిర్వ హిస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్?లో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారి ఉత్తరాంధ్రలో పర్యటించారు సీఎం చంద్రబాబు. పోలవరం ఎడమకాలువ పనులను పరిశీలించడంతో పాటూ భోగాపురం ఎయిర్ పోర్టు పనులపై ఆధికారుల ను అడిగి తెలుసుకోనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వమే కాకుండా ప్రజలు కూడా అభివృద్ధికి సహకరించాలని కోరారు. విశాఖ స్టీల్స్ ప్రైవేటీకరణ ను తాను ఒప్పుకున్నామని చెబుతు న్నారు.. అవన్నీ అబద్దాలని అన్నా రు సీఎం చంద్రబాబు. గతంలో వాజపేయి హయాంలోనే ప్రైవేటీక రణ చేస్తాన్నప్పుడు అడ్డుకున్నామని స్పష్టం చేశారు. ఈ సారి విశాఖ ప్రైవేటీకరణ జరగకుండా కాపడుతామన్నారు.

# రాఘవేంద్ర కాలనీ విజేత సూపర్ మార్కెట్ సీజ్

**- స్పెషల్ టాస్క్ ఫోర్స్ డి**
**ఈ విశాలాక్షి ఆధ్వర్యంలో సీజ్**
**- ఈ స్థలం అక్రమ నిర్మాణం**
**అని కోర్టు నిర్ధారణ**
**- కూల్చివేతలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కోర్టు**







శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో గల విజేత సూపర్ మార్కెట్ ను గురువారం గచ్చిబౌలి పోలీసులు , జిహెచ్ఎంసి,అధికారులు సీజ్ చేశారు. కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలోని హై టెన్షన్ రహదారికి ఆనుకొని ఉన్న విజేత సూపర్ మార్కెట్ అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని ఐ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.గురువారం శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు,స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో సూపర్ మార్కెట్ ను మూసి వేయించి సదురు భవనాన్ని సీజ్ చేశారు.శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ డివిజన్ పరిధిలో గల రాఘవేంద్ర కాలనీ హై టెన్షన్ రహదారిపై ఏర్పాటు చేసిన విజేత సూపర్ మార్కెట్ నిర్మాణం అక్రమ నిర్మాణం అంటూ చింతల కుమార్ యాదవ్ అనే వ్యక్తి జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టును ఆశ్రయించాడు. చింతల కుమార్ యాదవ్ పిటిషన్ నంబర్ 7132/ 2024 పై స్పందించిన కోర్టు సదరు నిర్మాణాన్ని కూల్చివేయాలని శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసింది.కోర్టు ఉత్తర్వులపై జి వెంగళరావు అనే యజమాని హైకోర్టులో పిటిషన్ నంబర్ 14446/ 2024 రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. కూల్చివేత ఉత్తర్వులపై సిటీ స్మాల్ కాసెస్ కోర్టు స్టేటస్కో ఎం ఎ నెంబర్ 66/ 2024 ఇచ్చింది. హైకోర్టు కు తప్పుడు సమాచారం ఇచ్చి దని కింది కోర్టు స్టేటస్ కో ను రద్దు చేసింది,మరోసారి కంటెంట్ హైకోర్టు లో పిటిషన్ నెంబర్ 1194/2024 మరోసారి దాఖలు చేశారు.జిహెచ్ఎంసి అధికారులు సైతం సదరు అక్రమ నిర్మాణంపై రెండుసార్లు నోటీసులు జారీ చేశారు.చివరికి స్టేటస్ కో వేకేట్ కావడంతో శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ డి ఈ విశాలాక్షి, టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి రమేష్, లక్ష్మీనారాయణ,జావిద్, శ్రీనివాస్, ఆధ్వర్యంలో గురువారం విజేత సూపర్ మార్కెట్ ను సీజ్ చేశారు.

## గచ్చిబౌలి డివిజన్ గోపన్ పల్లి గ్రామంలో జంతువుల స్మశాన వాటిక

**- స్మశాన వాటిక పరిశీలించిన జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి**
**- పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి గ్రామంలో జి.హెచ్.ఎం.సి నందకిశోర్ అనే జంతు ప్రేమికుడి తో కలిసి ఏర్పాటు చేస్తున్న పెంపుడు జంతువుల స్మశాన వాటిక పనులను శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి,డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి లతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతు.. పెంపుడు జంతువుల కోసం స్మశాన వాటికను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన నందకిశోర్ ను అభినందిస్తున్నట్లు తెలిపారు. మూగ జీవులు కూడా మనుషుల లాగే విశ్వాసంగా ఉంటాయని,అవి మృతి చెందితే ఎక్కడ పడితే అక్కడ పారావేయకుండా వాటిని కూడా దహనం చేయడం కోసం,పర్యావరణ కాలుష్యం దెబ్బతినకుండా ఆధునిక హంగులతో దీన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జంతు ప్రేమికులకు ఇదో చక్కటి అవకాశంగా మారనుందని తెలిపారు.కేవలం పెంపుడు జంతువులే కాకుండా అప్పుడప్పుడు వీధి జంతువులను కూడా ఇక్కడ దహనం సంస్కారాలు నిర్వహిస్తామని నిర్వాహకులు నందకిశోర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఇ విశాలాక్షి, జిహెచ్ఎంసి అధికారులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బండ్రు శోభారాణి కి శుభాకాంక్షలు తెలియజేసిన మాటూరి శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్(ప్రశ్న న్యూస్)తెలంగాణ ప్రభుత్వం మహిళా సహకార అభివృద్ధి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బండ్రు శోభారాణికి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాచకొండ మీడియా క్లబ్ ఫౌండర్ (అధ్యక్షులు) మాటూరి శ్రీనివాస్ గౌడ్.

## జర్నలిస్టులపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్న

**యూత్ ఐకాన్ భువన్ కుమార్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని ఉస్మానియా యూనిర్సిటీ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న డీఎస్సీ అభ్యర్థులు. వాటిని కవర్ చేయడానికి వెళ్ళినటువంటి జర్నలిస్టుల పైపోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా కండిస్తున్నను. ఉస్మానియా యూనిర్సిటీలో జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడం చాలా దారుణం కచ్చితంగా మరి జర్నలిస్టులు వార్తలు కవరేజ్ కీ వెళ్ళడం నేరమా, డీఎస్సీ సమస్య పైనిరుద్యోగుల నిరసన చేస్తే పాపమా,అని ప్రనిష్తున్నాను. కచ్చితంగా మరి విద్యార్థుల పై జర్నలిస్ట్ ల పై దాడి చేయడాన్ని పోలీసుల పై తక్షణమే ప్రభుత్వ పరంగా తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నా. ఇట్లు మెదక్ యూత్ ఐకాన్ లీడర్ భువన్ కుమార్మరియు ఉస్మానియా యూనివర్సిటీ అర్ట్స్ కళా శాల విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షులు భువన్ కుమార్.

## మైనంపల్లి హనుమంతరావు నివాసంలో డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలు



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నివాసంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ జన్మదిన వెడుకలు ఘనంగా నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సందర్భంగా వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని అంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు.మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రతి ఒక్కరు విధిగా నాటి మొక్కను సంరక్షించేందుకు కృషి చేయాలి అన్నారు. మొక్కలు నాటడం వల్లే వర్షాలు విరివిగా కురుస్తాయని దీనివల్ల చెరువులు కుంటలు నిండి భూగర్భ జలాలు కూడా పెరిగి రైతులు పంటలు పండించుకోవడానికి నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర నాయకులు కర్ణకార్ రెడ్డి, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వన్, వెల్దుర్తి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, శివ్వంపేట్ మండలం అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, కౌడిపల్లి మండలం అధ్యక్షులు శ్రీనివాస రావు, శ్రీనివాస్ రెడ్డి, నర్సాపూర్ మండలం ఒబిసిసెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, గోమరం వెంకట్ రెడ్డి, యుత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న దర్శించుకున్న టిడిపి రాజమండ్రి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



శ్రీశైలం (ప్రశ్న న్యూస్ )శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారిని టిడిపి రాజమండ్రి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు దర్శనార్థం



ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరికి ఆలయ మర్యాదలనుసరించి ఆలయ అర్చకులు,అధికారులు సాదర స్వాగతం పలికారు అనంతరం శ్రీస్వామి అమ్మవారిని దర్శించుకుని మల్లికార్జునస్వామికి రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరికి ఆలయ అర్చకులు,వేదపండితులు వేద ఆశీర్వచనం చెయ్యగా ఆలయ అధికారులు శ్రీస్వామి అమ్మవారి తీర్థ ప్రసాదాలు,శేషవస్త్రాలు శ్రీస్వామి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

## నకిలీ విలేకరులు రాజకీయ నాయకుల పేరుతో వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**- మియపూర్ ఏసిపి నరసింహారావు**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) నకిలీ ప్రెస్ కార్డులు చూపించి బెదిరించి డబ్బుల వసూళ్ళకు పాల్పడుతున్న రాజకీయ నాయకులమని బెదిరించే వ్యక్తులపై కొత్త చట్టాల ప్రకారము కేసులు నామోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని మియపూర్ ఏసిపి నర్సింహ రావు తెలిపారు.కొందరు విలేకరులమని చిన్న నిర్మణదారుల వద్ద, వ్యాపారుల వద్ద బెదిరించి డబ్బులు వసుళ్ళు చేస్తున్నట్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు వచ్చినట్లు ఏసిపి తెలిపారు. కొంతమంది నిర్మాణదారుల వద్ద నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ ప్రకటన విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే రాజకీయ నాయకులు తమ పార్టీల పేరుతో వసూళ్లు చేస్తున్నట్లు తెలిపారు. పాత్రికేయులు,గల్లీ నాయకులనుంచి నియోజకవర్గ నాయకులు వరకు సదరు నిర్మాణదారులను బెదిరిస్తున్న వారిపై రహస్యంగా విచారణ చేప్పట్టి, కొందరిని గుర్తించి వారిపై నివేధికలను సిద్ధం చేశామని ఆయన పేర్కొన్నారు.అతి త్వరలో వారిపై ఆర్గనైజ్డ్ క్రైం క్రింద కేసులు నమోదు చేస్తామన్నారు. కొత్త చట్టం ప్రకారము కేసులు నామోదు చేసి పార్టీలకు అతీతంగా ఇటువంటి బెదిరింపులకు పాల్పడిన ఏంతటివారైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డెంగ్యూ వ్యాధి నివారణపై జోనల్ స్థాయి సమీక్ష సమావేశం

**- మురుగు నీరు నిల్వ లేకుండా తగు చర్యలు చేపట్టాలి**
**- దోమల నివారణకు రెగ్యులర్**
**ఫాగింగ్ చేయాలని అధికారులకు సూచన**
**- శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి**




**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** వర్షాకాలం నేపథ్యంలో ప్రజారోగ్యంపై అధిక శ్రద్ధ వహించాలని వ్యాధులు ప్రబలకుండా చూడాలని శేరిలింగంపల్లి జడ్సీ ఉపేందర్‌రెడ్డి సూచించారు. అత్యంత ప్రధానంగా ఈ సీజన్‌లో డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు పటిష్టమైన చర్యలను చేపట్టాలని పారిశుధ్య ఎంటమాలజీ సహా అనుబంధ విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.డెంగ్యూ వ్యాధి నివారణపై జోనల్ స్థాయి సమీక్ష సమావేశాన్ని జడ్సీ ఉపేందర్‌రెడ్డి గురువారం తన ఛాంబర్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిళ్లలో డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చేయటంతో పాటు తగు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ప్రభుత్వేతర విద్యాసంస్థలలోనూ విస్తృత ప్రచారం చేపట్టాలని జడ్సీ సూచించారు. వర్షపు , మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని, అలాంటి వాటి నివారణకు యుద్ధ ప్రాతిపదికన కృషి చేయాలన్నారు.సెల్లార్‌లు, వర్షపు నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి తక్షణమే ఎంటమాలజీ సిబ్బందికి సమాచారం అందించాలని,దోమల వ్యాప్తి నివారణకు తగు ఫాగింగ్‌తో పాటు సంబంధిత చర్యలను నిర్లక్ష్యం చేయవద్దని జడ్సీ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేసారు. బస్తీ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రైవేటు దవాఖానలను డీసీలు ,వైద్యాధికారులు, ఏఈలు, సందర్శిస్తూ జ్వరం కేసుల నమోదుపై ఆరా తీయాలని ఆదేశించారు.సీజన్ ముగిసే వరకు క్షేత్రస్థాయిలో అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండి డెంగ్యూ నివారణ చర్యలను అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రజలు సైతం డెంగ్యూ వ్యాప్తి చెందే కారణాల పట్ల అప్రమత్తంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీలు రజనీకాంత్‌రెడ్డి, వంశీకృష్ణ, సురేష్, నాయక్, వైద్యా ధికారులు, డీపీఓలు, ఎంటమాలజీ విభాగం, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ డివిజన్ జింకలవాలోని ప్రభుత్వ భూమిని పరిరక్షించడి

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి, (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సంబంధిత అధికారులతో కలసి ఫతేనగర్ డివిజన్ లోని జింకలవాడ, ప్రభాకర్ రెడ్డి నగర్ బస్తీల సరిహద్దులో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతూ అట్టి భూములను ప్రభుత్వ కార్యాలయాలు, లేదా పేద ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా డివిజన్ పరిధిలోని ప్రభాకర్ రెడ్డి నగర్, జింకలవాడ సరిహద్దులో ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందని, అట్టి భూమిని సర్వే చేయించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని, ఈ ప్రభుత్వ భూమి నందు కంచె ఏర్పాటుచేసి ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని ఎమ్మెల్యే కృష్ణారావు ఎమ్మార్వో, రెవెన్యూ అధికారలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జీహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు బ్రేకులు ఫెయిల్




పోలవరం (ప్రశ్న న్యూస్) పోలవరం ఆర్టీసీ బస్సుకు తృతిలో పెను ప్రమాదం తప్పింది. కొవ్వూరు డిపోకు చెందిన బస్సు గురువారం రాజమండ్రి నుంచి పోలవరం వెళ్తుండగా గూటాల వద్ద బ్రేకులు ఫెయిల్ అయ్యాయి డ్రైవర్ సమయ స్ఫూర్తితో వ్యవహరించి బస్సును నిలుపుదల చేశారు. బస్సు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీరవ ఇబ్బందులు పడ్డారు.

# కూకట్‌పల్లిలో నూతనంగా అంకుర 120 పడకల శిశు సంరక్షణ ఆసుపత్రి ప్రారంభం

**- అందరికీ ప్రపంచ స్థాయి గైనకాలజీ, పీడియాట్రిక్ కేర్ అందించడానికి కట్టుబడి ఉంది**

**- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**





కూకట్ పల్లి, (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో మహిళ మరియు శిశు సంరక్షణ ఆసుపత్రుల ప్రముఖ మరియు విశ్వసనీయ చైన్ అంకుర హాస్పిటల్ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో తమ నూతన 120 పడకల హాస్పిటల్ ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో ప్రముఖ నేతలు మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గ సభ్యులు ఈటల రాజేందర్, నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, దుబ్బాక నియోజకవర్గ, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు,ఎమ్మెల్యే మాచర్ల నియోజకవర్గం, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాధవరం రోజా దేవి, కార్పొరేటర్, 122 వివేకానంద నగర్ కాలనీ డివిజన్, డాక్టర్ టి. రఘునాథ్ స్వామి, డిఎం హెడ్ ఆఫీస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వారి సమక్షంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నియోజకవర్గంలో భారతదేశ వ్యాప్తంగా కార్యకలాపాల నిర్వహణతో అంకుర మరియు 9ఎం బై అంకురతో ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మరియు ఒడిశాలో 14 ప్రపంచ స్థాయి కేంద్రాలను కలిగి ఉందన్నారు. లక్షలాది మంది విశ్వసించే అంకుర, ఇప్పుడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తిగా సన్నద్ధమైన డిజిటలైజ్డ్ సెంటర్‌గా అభివృద్ధి చెందింది అన్ని వయసుల మహిళలు మరియు పిల్లలకు సంబంధించిన పూర్తి ఆరోగ్య సంరక్షణ అవసరాలకు తగినట్లుగా సమగ్ర సంరక్షణను అందిస్తుందని వారు తెలిపారు. కొత్తగా ప్రారంభించ బడిన హాస్పిటల్ ఆకర్షనీయంగా ఆకట్టుకునే రరీతిలో 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందని, అసాధారణమైన వైద్య సేవలను అందించడానికి కట్టుబడి ఉన్న అంకుర తమ నిబద్ధతను కొనసాగిస్తుందని తెలిపారు. 2011లో ప్రారంభమైనప్పటి నుండి కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ లోని అంకుర హాస్పిటల్ మహిళలు మరియు పిల్లలకు అత్యాధునిక నాణ్యత ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తోందని తెలిపారు. లెవెల్ %×××% ఐన్ సియు మరియు పిఐసియు ఆధునిక సౌకర్యవం తమైన బర్తింగ్ సూట్‌లు మరియు 24 గంటలు అత్యవసర సంరక్షణతో సహా సరికొత్త సాంకేతికతను హాస్పిటల్ కలిగి ఉందన్నారు. అదనంగా ప్రత్యేకమైన అంబులెన్స్ సేవలు మరియు నిపుణులైన శిశువైద్యులు, ప్రసూతి వైద్యులు, గైనకాలజిస్ట్‌లు మరియు మహిళలు, పిల్లల కోసం పీడియాట్రిక్, రుమటాలజీ, ఇమ్యునాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, హెమటాలజీ, ఆర్థోపెడిక్స్ మరియు ఎండోక్రినాలజీ వంటి అరుదైన స్పెషాలిటీస్ కవర్ చేసే వివిధ సూపర్ స్పెషలిస్ట్‌ల బృందాన్ని సైతం కలిగి ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఎన్సీయు, పీడియాట్రిక్ సర్జరీ మరియు పీడియాట్రిక్ యూరాలజీలో అధిక విజయాలను సాధించటం ద్వారా అంకుర గుర్తింపు పొందిందని తెలిపారు. చిన్నారులకు అనుకూలమైన ఇంటీరియర్‌లు కలిగిన కొత్త కూకట్‌పల్లి సెంటర్, సౌకర్యవంతమైన వాతావరణంలో అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణను అందుకోవడానికి మహిళలు మరియు పిల్లలకు అనువైన ప్రదేశం. గర్భిణీ స్త్రీలకు విలాసవంతమైన, సౌకర్యవంతమైన బర్తింగ్ సూట్‌లు, అధునాతన ఔషధ సంరక్షణ మరియు అధిక నాణ్యతగల ప్రినాటల్ మరియు పెరినాటల్ కేర్‌లను పొందవచ్చని, ముఖ్యంగా ఈ కేంద్రం వాటర్ బర్తింగ్ ను అందిస్తుందని సహజమైన నొప్పిలేకుండా ప్రసవించే పద్ధతి ఉందని అన్నారు. నొప్పిలేకుండా ప్రసవం, సహజ ప్రసవం మరియు సిజేరియన్ విభాగాలు వంటి ఇతర ప్రసవ ఎంపికలతో పాటు, వ్యక్తిగత అవసరాలకు అనుగుణం గా నిపుణుల సంరక్షణ అందిస్తామని తెలిపారు. నిపుణులైన నియోనాటాలజిస్టులు, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్‌లు మరియు శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది అత్యుత్తమ క్రిటికల్ కేర్ సేవలను అందించడానికి 24/7 అందుబాటులో ఉంటారని, పెద్ద ప్రాంగణాలు సౌకర్యం కోసం క్రాస్-ఇన్‌ఫెక్షన్‌లను నివారించడానికి, రోగి, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ రూపొందించబడ్డాయని, ఈ కేంద్రం రోగుల సౌకర్యార్థం 24/7 ఫార్మసీ మరియు డయాగ్నస్టిక్ సేవలను అందిస్తుందన్నారు. అంకుర హాస్పిటల్ యొక్క ఈ సదుపాయాన్ని ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర, సాంకేతిక శాఖల మంత్రి దామోదర్ రాజ నరసింహ, కూకట్‌పల్లిలో మహిళలు మరియు పిల్లలకు అత్యున్నతమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో అత్యాధునిక సదుపాయం ముఖ్యమైన ముందడుగు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళలు, శిశు ఆరోగ్య సంరక్షణలో కొత్త బెంచ్‌మార్క్‌లను నెలకొల్పినందుకు మరియు తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఎంతో మంది రోగుల ప్రాణాలను కాపాడినందుకు అంకుర హాస్పిటల్‌ను ప్రశంసిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఒక దశాబ్దానికిపైగా అంకితమైన ఆరోగ్య సంరక్షణ సేవలతో అంకుర హాస్పిటల్ మహిళలు మరియు పిల్లలకు ప్రత్యేక ఆరోగ్య సంరక్షణలను అందించటంలో విశ్వసనీయ పేరుగా ఉద్భవించిందని ఈ సందర్భంగా అంకుర హాస్పిటల్స్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ మరియు 9బై బై అంకుర హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ ఉన్నం మాట్లాడుతూ నేడు అంకుర దేశవ్యాప్తంగా తమ శాఖలను విస్తరించిందని, హైదరాబాద్‌లోని కెపిహెచ్‌బి లో తాము కార్యకలాపాలు ప్రారంభించాలని తెలిపారు. మహిళలు, పిల్లలకు విశ్వసనీయమైన పొరుగు ఆసుపత్రిగా ఉండాలనే ఉద్దేశ్యంతో మేము దీనిని ప్రారంభించామని, అంకురను ఎంచుకునే కుటుంబాల విశ్వాసమే మమ్మల్ని ఇంత దూరం తీసుకువచ్చిందని అన్నారు. ఇది మాకు గొప్ప మైలురాయని, వెనక్కి తిరిగి చూసుకుంటే నేడు కూకట్‌పల్లిలోని కొత్త ప్రదేశంలో కేంద్రాన్ని మరింత అధునాతన సంరక్షణతో తిరిగి ప్రారంభించామని అన్నారు. ఈ సందర్భంగా

మహిళలు మరియు పిల్లలకు అత్యున్నత స్థాయిలో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణను అందించడానికి అంకుర హాస్పిటల్ కట్టుబడి ఉందని వైద్య రంగంలో విశ్వాసం శ్రేష్ఠతకు ఎంతో తోడ్పడుతుందని తెలిపారు.

# నేడు కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి - ఏబీవీపీ సురేష్




గద్వాల (ప్రశ్న న్యూస్) జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మరియు హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు విద్యార్థుల సమస్యలపై గద్వాల కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఏబీవీపీ సురేశ్ పిలుపునివ్వడం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడిచినా ఇప్పటివరకు రాష్ట్రంలో మద్యానికి మినిస్టర్ ఉన్నాడు కానీ విద్యాశాఖకు మాత్రం మినిస్టర్ లేరు దీన్నిబట్టి ప్రభుత్వం విద్యార్థులకు ఎంత ప్రాముఖ్యత ఇస్తుందో అర్థమవుతుంది విద్యరంగ సమస్యలను పరిష్కరించకపోతే ప్రజా పాలన భవనాన్ని కూడా ముట్టడిస్తామని అయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నరేష్ నరేష్ పటేల్ ప్రవీణ్ పాల్గొన్నారు

# ఇది నయవంచక సర్కార్ సకలజనులకు వెన్నుపోటే ప్రజాపాలనా.?

**రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్**



గద్వాల (ప్రశ్న న్యూస్) నియోజకవర్గ ప్రజలతో పాటురాష్ట్రంలోని అన్ని వర్గాలకూ కాంగ్రెస్ ఖాళీ చేతులు చూపించి నమ్మక ద్రోహం చేసిందని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ విమర్శించారు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు బాసు హనుమంతు నాయుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు తదితరులతో కలిసి ధరూర్, కెటి దొడ్డి మండల కేంద్రాల్లో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా ను రైతు బోల్తా స్కీంగా కాంగ్రెస్ సర్కార్ మార్చి వేసిందన్నారు కనికరం లేని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వ్యవసాయ రంగం పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ రైతులను కన్నీరు పెట్టిస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు రైతులతో పాటు యువతను కూడా నమ్మించి నట్టేట ముంచిందన్నారు దళిత గిరిజన బీసీ మైనారిటీ సంక్షేమం పట్ల సర్కార్ సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నదని దుయ్యబట్టారు ఫిరాయింపులు పైరవీలకు తప్ప రేవంత్ రెడ్డి రాజ్యంలో ప్రజలకు చోటే లేదన్నారు వంద రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీల అమలుకు రెండు వందల రోజులు గడిచినా చేతులు రావడం లేదన్నారు ఏడునెలల పాలనలో సకలజనులకు వెన్నుపోటు పొడవడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనేష్ బీఆర్ ఎస్ వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య అంగడి బస్వరాజు బొమ్మల రామకృష్ణ బొప్పల శ్రీ నివాసులు మందా మల్లి టీఆర్ఎస్ వెంకటేష్ పవన్ సాగర్ సత్యం నాయుడు నూర్ పాష మ్నెహన్ గౌడ్ మాల మల్లికార్జున్ వీరేష్ అనిల్ తో పాటు ఆయా మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు

# కుటుంబ నియంత్రణ తోనే అభివృద్ధి సాధ్యం

**- వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పద్మజ**




తార్నాక (ప్రశ్న న్యూస్) ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలను హైద్రాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కిమ్స్ ఆసుపత్రిలో నిర్వహించిన ఈ వేడుకలకు వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పద్మజ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చిన్న కుటుంబాలు అభివృద్ధికి సోపానాలని ఆమె పేర్కొన్నారు. జనాభా పెరుగుదల వలన అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని వివరించారు. ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణపై శ్రద్ద పెట్టి దేశాభివృద్ధిలో తమవంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. వివాహ వయస్సు, తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ కుటుంబ నియంత్రణలో మగవారి పాత్ర పెంచాలన్నారు. నియంత్రణ ఆపరేషన్లు విరివిగా చేయించుట ద్వారా ఇల్లాలి ఆరోగ్యం పై ప్రభావం పడకుండా చూడవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరు పరిమిత కుటుంబంతో సంతోషంగా జీవించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా కిమ్స్ నర్సింగ్ విద్యార్దులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో డాక్టర్ అపర్ణ, మాస్ మీడియా అధికారి రాములు, ఆనంద్ కుమార్,వెంకటేశ్వర్లు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొండ్వాన న్యాయ కళాశాల కై ముఖ్యమంత్రికి లేఖ

**- రాష్ట్ర కన్వీనర్ సొందే వీరయ్య**



నూగురు వెంకటాపురం (ప్రశ్న న్యూస్ ) ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని విశ్రాంతి భవనం ఆవరణలో గొండ్వాన సంక్షేమ పరిషత్ సంఘ రాష్ట్ర కమిటీ సమీక్ష సమావేశంలో.జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ సోంది వీరయ్య పాల్గొని మాట్లాడుతూ.ఐదవ షెడ్యూలు భూభాగమైన భద్రాచలం కేంద్రంగా గొండ్వాన ఆదిమ తెగల కోసం న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని మాట్లాడారు.గొండ్వాన న్యాయ కళాశాల కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాస్తున్నట్లు ఆయన తెలిపారు.భద్రాచలం డివిజన్ ఏజెన్సీ ప్రాంతమైన ఆదివాసి విద్యార్థులు ఉన్నంత స్థాయికి ఎదగాలని భూమి కోసం,నీటి కోసం,అడవి కోసం,కొమరం భీమ్ లాగా ఉద్యమించాలని ఆయన అన్నారు.బ్రిటిష్ వాళ్ళని తరిమికొట్టిన ఘనత ఆదివాసి ఉద్యమ కారులదేనని ఆయన స్పష్టం చేశారు.ఒకప్పుడు నూగూరు తాలూకా పేరు తెచ్చుకున్న ఆదివాసీలు చేసిన పోరాటమే పలితమేనని గుర్తుచేశారు, ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో ఆదివాసి యువత ఉద్యమించే అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.ఐదవ షెడ్యూల్ భూభాగంలో అడవి పై నీటిపై భూమిపై సర్వహక్కులు ఆదివాసులకు ఉన్నాయని ఐక్యరాజ్యసమితి చెబుతున్నప్పటికీ,అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు.భద్రాచలం కేంద్రంగా గొండ్వాన న్యాయ కళాశాల మంజూరు చేస్తే ఆదిమ జాతి విద్యరంగలో తీర్చిదిద్దటం ద్వారా ఆదివాసి చట్టాలు పరిరక్షణ కోసం తోడ్పడతాయని తెలిపారు.ఈ సమావేశంలో జిఎస్పి కమిటీ సభ్యులు పూనెం మునేశ్వరావు జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షులు పూనెం ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# బాలానగర్ లో శోభాయమానంగా జగన్నాథ రథయాత్ర

**- అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు**

**- కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్**



కూకట్ పల్లి, (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్ లో జగన్నాథ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. గత తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజున గురువారం బలరాముడు, సుభద్ర, జగన్నాథుడికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ స్వామి వారి ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలం ఇప్పించాల్సిందిగా రమేష్ కు వినతిపత్రం అందజేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన రమేష్ అధికారులతో మాట్లాడి స్థలం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు పుష్పారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, సీనియర్ నేత శ్రీకాంత్ పటేల్ పటేల్, ప్రమోద్ మోడీ, రాజ్, అనిల్, రామ్మోహన్ రావు, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఫిషరింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కి శుభాకాంక్షలు తెలిపిన యశ్వంత్



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మెట్టు సాయి గంగపుత్ర కు అంబర్ పేట డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ యశ్వంత్ గంగపుత్ర శాలువాతో సత్కరించి పుష్పగుచ్చమును అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంబర్ పేట నియోజకవర్గం లో చేపల మార్కెట్ అభివృద్ధి కొరకు కృషి చేయాలని తెలిపారు.రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని, ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని, గంగపుత్రుల అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా యశ్వంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉదయ్ కిరణ్, ప్రణీత్ కుమార్, నాసా, ఉమేష్, శుభాకాంక్షలు తెలిపారు.

# ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ బోగ ప్రకాష్ కి ఉత్తమ ఉద్యోగి గా పురస్కారం



ఉప్పల్ ( ప్రశ్న న్యూస్) ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇసిఐయల్ లో స్వాగత్ గ్రాండ్ హోటల్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సూపర్ వైజర్ గా విధులు నిర్వహిస్తున్న బొగ ప్రకాష్ కి ఉత్తమ ఉద్యోగి గా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీంద్ర నాయక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా పురస్కారం అందుకున్న బోగ ప్రకాష్, ఈ సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సౌందర్యలత సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# కౌలు కార్డు కొరకు దరఖాస్తు చేసుకోండి

**- ఏవో పవన్ కుమార్**

**తుగ్గలి** మండల పరిధిలోని గల కౌలు రైతులందరూ కౌలు కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలియజేశారు. గురువారం రోజున మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ షర్మిల అధ్యక్షతన కౌలు రైతు కార్డ్ పై గ్రామ రెవెన్యూ అధికారులకు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కౌలు చేస్తున్న ప్రతి రైతు కౌలు కార్డు ను గ్రామ రెవెన్యూ అధికారి దగ్గర తీసుకోవాలని ఏవో తెలియజేశారు. కౌలు కార్డు ఉన్న కౌలు రైతుకు అన్ని రకాల ప్రభుత్వ పథకాలైన అన్నదాత సుఖీభవ,పంట బీమా,పెట్టుబడి సహాయం,పంట కొనుగోలు,బ్యాంకు రుణము వంటి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఏవో తెలియజేశారు. గురువారం నుండి ప్రతి సచివాలయం నందు కౌలు రైతు కార్డు అవగాహన సదస్సులు జరుగుతాయని ఏవో వీఆర్వోలకు తెలియజేశారు.ఈ అవకాశాన్ని కౌలు రైతులందరూ వినియోగించుకోవాలని ఏఓ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు,ఆర్ఐ సుధాకర్ రెడ్డి,మండల విఆర్వోలు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపి పాదయాత్ర నేతలకు శుభాకాంక్షలు తెలిపిన
# తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాముడూరు హరికృష్ణ








నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పాదయాత్ర నేతలకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాముడూరు హరికృష్ణ, గూడూరు గోపాల్, తెలుగుదేశం పార్టీ నాయకులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. క్షేమంగా పాదయాత్ర చేసి తిరుమలకు చేరుకోవాలని తిరుమల లో వెలసి ఉన్న వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకొని క్షేమంగా వారి గమ్యాలకు చేరుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాముడూరు హరికృష్ణ సూచించారు.ఎన్నికల్లో తమ అభిమాన నేతల గెలుపు కోసం వారి అభిమానులు మొక్కులు చెల్లించుకోవడం సర్వసాధారణమే. అయితే, ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కూటమి విజయం సాధించాలంటూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గెలుపొందాలంటూ మాకు ఆదర్శం గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఘన విజయం సాధించిన నేపథ్యంలో అందులో భాగంగానే బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం నాయకులు తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనార్థం కాలినడకన పోతున్న సందర్భంగా వారిని వెంకటగిరి బైపాస్ రోడ్డు గూడూరు మార్గమధ్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాముడూరు హరికృష్ణ ,గూడూరు గోపాల్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాముడూరు హరికృష్ణ మాట్లాడుతూ వారు క్షేమంగా పాదయాత్ర చేసి తిరుమల తిరుపతి దేవస్థానంలో వెలసి ఉన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకొని తిరిగి సురక్షితంగా వారి గ్రామానికి చేరుకోవాలని సూచించారు.అనంతరం వారికి కూల్ డ్రింక్స్. వాటర్ బాటిల్స్ సమోసాలు వారికి అందజేశారు. వారి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై అక్రమ నిర్మాణాలు చర్యలేవి.?

- టౌన్ ప్లానింగ్ అధికారులకు అక్రమ నిర్మాణాలు సైడ్ దందనా.?
- కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమన విమానాలకు అడ్డుకట్ట వేసేది ఎవరు
- డిప్యూటీ కమిషనర్ జోనల్ కమిషనర్ల మౌనం ఎందుకు.?
- అక్రమ నిర్మాణాల అక్రమ సొమ్ము ఎక్కడికి పోతుంది.?





కాప్రా (ప్రశ్న న్యూస్) అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మీర్పేట్ హెచ్ బి కాలనీ బిజెపి వైస్ ప్రెసిడెంట్ నరేష్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని ఏసీపీ గిరిరాజ్ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలోనే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అక్రమ నిర్మాణాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు నీతి నిజాయితీగా విధులు నిర్వహించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని అదేవిధంగా ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని చెప్పిన అధికారులలో మాత్రం ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం. మీర్పేట హెచ్ బి కాలనీ రహదారిపై అక్రమ సెల్లార్లు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనీ సాక్షాత్ ఎమ్మెల్యే గట్టిగా చెప్పిన కూడా ఈ డివిజన్ కు బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ ఉండడం చర్చనీ అంశంగా మారింది. బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ల కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలు చాలా జరుగుతున్నాయని వాటిని పెంచి పోషిస్తుంది కార్పొరేటర్లు వాళ్ళ షాడోలు అన్న చర్చజరుగుతుంది. అయితే ఎమ్మెల్యే బిఎల్ఆర్ చెప్పినా కూడా కార్పొరేటర్ల వ్యవహారం మార్చుకోకపోవడం విడ్డూరంగా ఉందని బిజెపి కార్పొరేటర్లు హెద్దేవా చేస్తున్నారు. చాలామంది బిజెపి కార్పొరేటర్లు బీఆర్ఎస్ కార్పొరేటర్ల కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని మా డివిజన్లో మా ప్రోత్సాహం లేకుండా అధికారులే చేస్తున్నారని తెలిపారు. అనుమానాలు ఉంటే పూర్తిస్థాయి విచారణ చేపించుకోవాలని వాళ్ళు తెలపడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఏది ఏమైనా ఉప్పల్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్లలోనే అక్రమ నిర్మాణాలు చాలా జరుగుతున్నాయని వాటిని అధికారులు ఎలా కట్టడి చేస్తారో వేచి చూడాలి.

# అడ్డంగా దొరికిపోయిన కేటీఆర్

**హైదరాబాద్ :** సొంతిల్లు చక్కబెట్టుకోకుండా.. పక్కవారి విషయాల్లో తల దూర్చి అడ్డంగా బుక్కైపోవడమేంటే ఇదేనేమో. అచ్చం ఈ సామెత బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు అతికినట్టు సరిపోతుంది. తన పార్టీ విషయాల గురించి మీడియా నుంచి తప్పించుకోబోయి.. బీజేపీ నేతలకు అడ్డంగా దొరికిపోయారాయన.మూడురోజుల ముందు ఢిల్లీ వెళ్లారు బీఆర్ఎస్ నేత కేటీఆర్. ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా ఆయన మీడియాకు సమాచారం ఇస్తారు. ఈసారి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.. సడన్‌గా ప్రెస్‌మీట్ పెట్టారు. ఢిల్లీకి ఎందుకు వచ్చానో చెప్పకుండా, మీడియా అడిగే ప్రశ్నలకు తప్పించుకునేందుకు ఏపీ వ్యవహారాలను తెరపైకి తెచ్చారాయన. తాను సెల్ఫ్‌గోల్ వేసుకునే క్రమంలో ఏపీ గురించి నాలుగు మాటలు మాట్లాడారు.ఏపీలో వైసీపీ ఓటమి తనకు ఆశ్చర్యం కలిగించిందని వ్యాఖ్యలు చేశారు కేటీఆర్. అంటే జగన్ పాలనను ఆయన పూర్తిగా సమర్థించినట్టే. పథకాల పేరిట ప్రజల ఖాతాలో నిధులు వేయడం మంచిదా? ప్రశ్నించే గొంతుకులను నోరు ఎత్తకుండా డిక్టేటర్ తరహా పాలనను ఆయన సమర్థిస్తున్నారా? 40 శాతం ఓట్లు వచ్చిన జగన్ హీరో అయితే, అధికారంలోకి వచ్చిన టీడీపీ మాటేంటి? అన్నది ఏపీలోని రాజకీయ నేతల వెర్షన్.పనిలోపనిగా ధర్మవరం వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఓడిపోవడంపై నోరువిప్పారు కేటీఆర్. నా మిత్రుడు రోజూ ప్రజల మధ్య ఉండేవారని ఆయనా ఓడిపోయారని, అక్కడ బీజేపీ గెలవడాన్ని ఇన్‌డైరెక్ట్‌గా ప్రశ్నించారు. బీజేపీ ఎమ్మెల్యేగా గెలిచిన సత్యకుమార్‌కు సొంత బలంలేదన్నది ఆయన మాట. ఆయన గెలవడాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేకపోతున్నారా?తెలంగాణ బీఆర్ఎస్ పాలన మాదిరిగానే ధర్మవరంలో గుడ్ మార్నింగ్ పేరుతో భూములు కూడబెట్టుకున్నా రన్నది ఏపీ మంత్రి సత్యకుమార్ వెర్షన్. కేతిరెడ్డికి తెల్లవారితే కబ్జా-కలెక్షన్-కరప్షన్-కమిషన్లు మాత్రమే గుర్తుకు వస్తాయని సెటైరికల్‌గా రియాక్టయ్యారు. నాలుగేళ్ల కిందట మీ అవినీతిని ప్రశ్నించినందుకు నా ట్విట్టర్‌ను బ్లాక్ చేసింది మీరు కాదా? అంటూ కేటీఆర్‌పై హాట్ కామెంట్స్ చేశారు. డిక్టేటర్ పాలననే ఇరు రాష్ట్రాల్లో ఓడించారని, మీరంతా ఒకేజాతి పక్షులను అందుకే సర్టిఫికెట్లు, ఓదారుస్తాన్నారని మంత్రి మాట.మరో వెర్షన్ ఏంటంటే.. కేతిరెడ్డితో కేటీఆర్‌కు వ్యాపార లావాదేవీలు ఉన్నాయనే వార్తలు సోషల్‌మీడియా లో జోరందుకున్నాయి.

# ప్రేమ, పెళ్లంటూ టార్చర్... అమ్మాయి సూసైడ్

**నల్గొండ :** దేశంలో ఎన్ని చట్టాలు వచ్చినా సరే ఆగంతకుల ఆగడాలకు అడ్డు అదుపులేకుండా పోతోంది. ఇక తెలంగాణలోనూ రాష్ట్రప్రభుత్వం షీటీమ్స్, నిర్భయ లాంటి చట్టాలు ఎన్ని తెచ్చినా, నిందితులకు ఎన్ని శిక్షలు వేసిన ప్రేమోన్మాదులు రెచ్చిపోతున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఒకే వీధిలో ఉండే ఇద్దరు యువకులు ఎదురుగా ఉండే యువతిని అదే పనిగా టార్చర్ పెట్టడం స్టార్ట్ చేశారు. అంతేకాదు పెళ్ళి చేసుకోవాలని ఒకరు, లవ్ చేయాలని మరొకరు అదేపనిగా ఆ యువతిని వేధింపులకు గురిచేశారు.లేదంటే వాట్సాఫ్, ఇన్‌స్టాలో నీ ఫొటోలను మార్ఫింగ్ చేసి పెడుతామని బెదిరించారు. దీంతో ఆ యువకుల టార్చర్ భరించలేక ఆ యువతి బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటనా నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం చింతలగూడెం గ్రామంలో జరిగింది. ఇదే గ్రామానికి చెందిన కొత్త రామలింగం రజిత దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కల్యాణి పాలిటెక్నిక్ కంప్లీట్ చేసి హైదరాబాద్ ప్రైవేట్ ఉద్యోగం చేసింది. కొంతకాలంగా ఆమె ఇంటి వద్దే ఉంటోంది.ఇదే గ్రామానికి చెందిన ఆరూరి శివ, కొమ్మనబోయిన మధులు స్థానికంగా ప్రైవేట్ జాబ్ చేస్తున్నారు.ఒకే ఊరు కావడంతో ఇద్దరు కూడా కల్యాణిని ఫోన్ నెంబర్‌ను తెలుసుకొని ఆమెకు ఫోన్లు తరుచుగా చేయడం స్టార్ట్ చేశారు. అంతేకాదు ఇద్దరిది ఒకే ఊరు కావడంతో తమ పరిచయాన్ని ఆసరాగా చేసుకొని తనను ప్రేమించాలని శివ, తనను మ్యారేజ్ చేసుకోవాలని మధులు పదే పదే విసిగించడం స్టార్ట్ చేశారు. వీరిద్దరి టార్చర్ భరించలేని కల్యాణి వారిద్ధరిని రిజెక్ట్ చేసింది. వారి నెంబర్లు బ్లాక్ లిస్ట్‌లో పెట్టింది. దీంతో శివ, మధు ఇద్దరు కలిసి వారిద్దరి వాట్సాప్‌లో ఆమె డీపీగా పెట్టుకున్న ఫొటోలను తీసుకొని వాటిని తమ వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లో స్టేటస్‌గా పెట్టుకుంటామని బెదిరించారు. తాము చెప్పింది వినకపోతే బాగుండదని హెచ్చరించారు. పదే పదే వారిద్దరి టార్చర్ భరించలేక కల్యాణి ఇంట్లో ఎవరు లేని టైమ్‌లో పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడింది.దీంతో వెంటనే గమనించిన స్థానికులు, కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అనంతరం గ్రామస్థులు, కుటుంబసభ్యులు హుటాహుటినా మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో నల్లగొండలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కళ్యాణి మృతి చెందింది. దీంతో మృతురాలి తల్లిదండ్రులు బంధువుల రోదనలు మిన్నంటాయి.

## నలుగురికి
# ముందస్తు బెయిల్

**విజయవాడ :** ఏపీ హైకోర్టులో వైసీపీ నేతలకు ఊరట లభించింది. టీడీపీ కార్యాలయంపై దాడికేసులో వైసీపీ నేతలకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు తీర్పు వెలువరించింది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై 2021 అక్టోబర్ 19న దాడి జరిగింది. ఆ కేసుకు సంబంధించిన విచారణ ఇప్పుడు వేగంగా జరుగుతోంది. నాలుగు బృందాలుగా ఏర్పడిన పోలీసులు నిందితుల వివరాలను సేకరిస్తున్నారు. విధ్వంసానికి పాల్పడిన వారిని సీసీ కెమెరాల ద్వారా గుర్తించారు. ఇప్పటికే ఐదుగురు వైసీపీ కార్యకర్తలను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. అయితే గతంలో టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో మొత్తం 56 మంది నిందితులు ఉన్నట్లు గుర్తించామన్నారు.ఈ ఘటనలో ప్రధాన నిందితులుగా దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, కార్పొరేటర్లు ఆరవ సత్యం (సత్యనారాయణ), అంబేద్కర్?తో సహా మరి కొందరిని గుర్తించామన్నారు. త్వరలో మిగిలిన వారిని అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలిపారు పోలీసు ఉన్నతాధికారులు. ఈ తరుణంలోనే ముందస్తు బెయిల్ కు దాఖలు చేసుకున్నారు వైసీపీ ముఖ్యనేతలు. వీరి ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ జరిపిన ఏపీ హైకోర్టు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురామ్, ఆర్కే, సజ్జల రామకృష్ణా రెడ్డి, దేవినేని అవినాష్‌కు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు తెలిపింది. సీఎం చంద్రబాబు నివాసంపై దాడి కేసులో జోగిరమేష్‌కు కూడా ముందస్తు బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు. అలాగే ఈ కేసులో తదుపరి విచారణ జూలై 16కు వాయిదా వేసింది. ఈ క్రమంలో ఈ నెల 16 వరకు అరెస్ట్ చేయొద్దని తెలిపింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి జరిగినట్లు పిటిషన్ వేశారు టీడీపీ నాయకులు. ఆ పిటిషన్ పై ఇప్పటి వరకూ జరిపిన విచారణలో వైసీపీ కీలక నేతలకు ఊరట లభించినట్లయింది. అయితే దీనిపై భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో అన్న ఉత్కంఠ నెలకొంది.

# ఉక్కు భవిష్యత్‌పై ఆశలు

**విశాఖపట్టణం :** విశాఖ స్టీల్ ప్లాంటులో కేంద్రమంత్రి హెచ్ డి కుమార స్వామి పర్యటిస్తున్నారు. ఉక్కు పరిశ్రమ స్థితిగతులను పరిశీలిస్తున్నారు. దీంతో దేశవ్యాప్తంగా ఇప్పుడు అందరి చూపు విశాఖ ఉక్కు కర్మాగారంపై పడింది. గత మూడు సంవత్సరాలుగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయంపై కార్మికుల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో విశాఖకు వచ్చిన కేంద్రం ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి స్టీల్‌ప్లాంట్ పై ఎలాంటి నిర్ణయం వెలువరిస్తారో అన్న ఆసక్తి ఉత్కంఠ అటు రాష్ట్ర ప్రజల్లోనే కాకుండా యావత్ దేశంలో నెలకొంది. ఆందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఉక్కు పరిశ్రమకు చేరుకున్న కేంద్ర మంత్రి కుమార స్వామి, ఉక్కు యాజమాన్యం, కార్మిక సంఘాలు నిర్వహించే సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంతో విశాఖ ఉక్కు భవిష్యత్తై మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. ప్రస్తుతం ఉద్యోగుల ఆందోళన, జీతాలు సరిగా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. సంస్థ నిర్వహణకు ఆస్తులు అమ్ముకోవాల్సిన దుస్థితిలో ఉన్న ఉక్కు కర్మాగారానికి, కేంద్రమంత్రి రాకతో పరిస్థితి మారుతుందా? సెయిల్‌లో విలీన ప్రతిపాదనపై ఎలా స్పందిస్తారనేది కీలకంగా మారింది.దీనిపై సానుకూలంగా స్పందించాలని ఈ మధ్యే ఏపీ బీజేపీ ఎంపీలు కేంద్ర ఉక్కుమంత్రి కుమారస్వామిని కలిశారు. స్టీల్ ప్లాంట్పై ఇక్కడ ప్రజల ఆకాంక్షలు, ప్రైవేటీకరణ విషయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన్ని కోరారు. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో, రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్‌ను విలీనం చేయడం వల్ల రెండు కంపెనీలు లాభపడతాయని వారు కుమారస్వామికి వివరించారు. ఇలా ఒక ప్రతిపాదన పెట్టిన 20 రోజుల్లో నేరుగా కేంద్ర మంత్రి పర్యటించడంతో ఏదో ఒక సానుకూల నిర్ణయం వెలువడుతుందని ఆశగా ఎదురు చేస్తున్నారు ప్రజలు. ఇదిలా ఉంటే విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని కేంద్ర మంత్రి కుమార స్వామి సందర్శించి, వాస్తవ పరిస్థితులు ఏంటో తెలుసుకుంటారని మరో మంత్రి శ్రీనివాసవర్మ వెల్లడించారు. కేంద్రమంత్రి పర్యటనతో వెంటనే అద్భుతాలు జరగవన్నారు. పెట్టుబడుల ఉపసంహరణ నిర్ణయం మంత్రుల పరిధిలో ఉండదని స్పష్టం చేశారు. ప్రధాని నేతృత్వంలోని కేబినెట్ చర్చించి ఒక నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. సెయిల్‌లో విలీనం ప్రతిపాదనలు ఉన్నాయి కాబట్టి స్టీల్ ప్లాంట్‌లో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల అవగాహనకోసమే కేంద్ర మంత్రి కుమార స్వామి పర్యటన కొనసాగుతోందన్నారు.

## మలికీపురంలో ఎమ్మెల్యే
# దేవ వరప్రసాద్ పర్యటన

**రాజోలు...** రాజోలు నియోజకవర్గంలోని సముద్రతీర గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న దీర్ఘకాలిక సమస్యలను ప్రత్యేక ప్రణాళికతో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు రాజోలు ఎమ్మెల్యే దేవ వర ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలు నియోజకవర్గం మలికిపురం మండల సముద్రతీర గ్రామాలైన కేశనపల్లి, తూర్పుపాలెం గ్రామాల్లోని ఆయన పర్యటించారు. ఈ గ్రామాలలో ప్రధాన సమస్యలగా ఉన్న ఆక్రమణలకు గురైన గోగన్నమఠం డ్రెయిన్ వల్ల తీవ్రంగా ఉన్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాల్సిన అవశ్యకత ఉందని ఎమ్మెల్యే దేవ తెలిపారు. ముంపు నీటి వల్ల నష్టపోయిన సరుగుడు తోటలను, కొబ్బరి తోటలను ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, స్థానిక నాయకులు, గ్రామస్తులు, అధికారులతో కలిసి పరిశీలించారు....

## ప్రజలకు అందుబాటు ధరల్లో
# బియ్యం, కందిపప్పు

**కర్నూలు** రాష్ట్రంలోని నిరుపేదలను,మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని వినియోగదారులకు అందుబాటు ధరల్లో బియ్యము,కంది పప్పును స్థానిక రైతు బజార్ లో ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు తీసుకెళ్లిన ప్రతి ఒక్కకరి బియ్యం,కందిపప్పు అందుబాటులో ఉన్నాయని కర్నూలు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అన్నారు.నగరంలోని సీ క్యాం వద్ద ఉన్న రైతు బజార్ లో బియ్యము,కంది పప్పును ఆమె దుకాణంను జేసీ ప్రారంభించారు.ఈ అమ్మకాలు రైతు బజార్ల లో,రిటైల్ దుకాణాలలో వుంటాయని కందిపప్పు అసలు ధర 181 ఉండగా ప్రభుత్వం కేటాయించిన ధర 160 రూపాయలు మాత్రమే అని బియ్యం స్టీమ్ సోనామసూరి అసలు 55.85 ఉండగా ప్రభుత్వ ధర 48 రూపాయలలు అని,పచ్చి బీపీటి సోనామసూరి అసలు ధర 52.40 ప్రభుత్వ అమ్మకాలు ధర 48 రూపాయలకే అందిస్తున్నరాని తెలిపారు.ప్రతి వియోగ దారుడికి 5 కేజీల బియ్యం ఒక కేజీ కందిపప్పు అందజేస్తారని అన్నారు.

# ఐఏఎస్ అంటూ మోసం..
## - 2 కోట్ల వరకట్నం

**హైదరాబాద్ :** ఈ మధ్యకాలంలో మోసం చేసి వివాహాలు చేసుకుంటున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఖిలాడి లేడీలు ఈ తరహా వివాహాలను చేసుకుంటున్న వ్యవహారం ఈ మధ్య కాలంలో ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. అమ్మాయిలను మోసం చేస్తున్న అబ్బాయిల సంఖ్య కూడా తక్కువేమీ కాదు. విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నామని, పెద్ద పెద్ద కంపెనీలు నిర్వహిస్తున్నామని చెప్పి భారీ మొత్తంలో కట్న కానుకలు తీసుకుని మోసం చేస్తున్న కేసులు అనేకం వెలుగులోకి వచ్చాయి. తాజాగా ఇటువంటి కేసు మరొకటి వెలుగు చూసింది. తానో ఐఏఎస్ ఆఫీసర్ ని అంటూ యువతిని బురిడీ కొట్టించి వివాహం చేసుకున్న ఓ ప్రబుద్ధుడు.. ఆమె వద్ద నుంచి రెండు కోట్ల రూపాయలు వసూలు చేయడంతోపాటు అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన మేడ్చల్ జిల్లా జీడిమెట్లలోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం రాజలింగాలకు చెందిన నల్లమోతు సందీప్ కుమార్ (38) కర్ణాటక ఐఏఎస్ కేడర్ లో ఎంపికైనట్లు 2016లో ఊరంతా గొప్పగా చెప్పుకున్నాడు. తానో ఐఏఎస్ ఆఫీసర్ ను అంటూ ఓ మాట్రిమోనీలో వివరాలు కూడా నమోదు చేశాడు. ఈ వివరాలను చూసిన బెల్జియంలో ఉద్యోగం చేస్తున్న ఏపీలోని కర్నూలు జిల్లా ఆదోని పట్టణానికి చెందిన అరిమిల్లి శ్రావణి (34) కుటుంబీకులు అతడిని సంప్రదించారు. తమ కుమార్తె గురించి చెప్పడంతో పాటు వివాహాన్ని కుదుర్చుకున్నారు. వివాహ సమయంలో రూ.50 లక్షల రూపాయల కట్నంతోపాటు ఇతర లాంఛనాలు ఇచ్చి 2018లో ఘనంగా వివాహం జరిపించారు. ఆ తర్వాత కాలంలో అతని వ్యవహారం మెల్లగా బయటపడుతూ వచ్చింది. ఐఏఎస్ ఆఫీసర్ అని చెప్పిన ఆయన విధులకు వెళ్ళకపోవడంతోపాటు చిత్ర విచిత్రంగా ప్రవర్తిస్తూ శ్రావణ్ కి అనుమానాన్ని కలిగించాడు. తాను ఐఏఎస్ ఆఫీసర్ ను కాదన్న విషయం ఇంట్లో తెలిస్తే ఇబ్బందులు వస్తాయని భావించిన సందీప్ కుమార్ మరో కట్టు కథను అల్లాడు. తనకు ఐఏఎస్ అధికారిగా పని చేయడం ఇష్టం లేదని రేడియాలజిస్ట్ గా ఉద్యోగం చేస్తానని భార్యకు చెప్పి నిత్యం విధులకు వెళ్లి వస్తున్నట్లు నమ్మించాడు. ప్రస్తుతం మల్లంపేట గ్రీన్ వ్యాలీ రోడ్డులో నివాసం ఉంటున్నారు. వీరికి కుమార్తె, కుమారుడు కూడా ఉన్నారు. విధులకు మాత్రమే వెళుతున్న సందీప్ కుమార్ రూపాయి కూడా ఇంటికి ఇవ్వకపోవడంతో భార్య సంపాదనపై ప్రశ్నించింది. సంపాదనంతా ఏదని నిలదీసింది. దీనికి మరో కట్టు కథను అల్లిన సందీప్ కుమార్ వైద్యం ద్వారా తాను రూ.40 కోట్లు ఆర్జించానని, ఆదాయ పన్ను చెల్లించకపోవడంతో అధికారులు బ్యాంకు ఖాతాను సీజ్ చేశారని చెప్పాడు. అవి రావాలంటే రెండు కోట్ల చెల్లించాలి అని చెప్పడంతో భార్య మిత్రుల ద్వారా రెండు కోట్ల రూపాయలను సమకూర్చింది.భర్త సంపాదించిన 40 కోట్ల రూపాయలు మొత్తం వస్తుందన్న ఉద్దేశంతో తెలిసిన వారి దగ్గర నుంచి రెండు కోట్ల రూపాయలు మొత్తాన్ని సమకూర్చి భర్తకు అందించింది. అయితే, సందీప్ కుమార్ భారీ సమకూర్చిన రెండు కోట్ల రూపాయలను తన తండ్రి విజయకుమార్ (70), అమెరికాలో ఉంటున్న సోదరి మోతికూరి లక్ష్మీ సాహితి (35) ఖాతాలకు బదిలీ చేశాడు. వివాహ సమయంలో ఇచ్చిన ఆభరణాలను సందీప్ కుమార్ తల్లి మాలతి (59) బ్యాంకులో తనఖా పెట్టి డబ్బు తీసుకుంది. రెండు కోట్ల రూపాయలు ఇచ్చిన తర్వాత కూడా భర్త తన సంపాదించిన డబ్బులు తీసుకురాకపోవడంతోపాటు రకరకాల కథలు చెబుతుండడంతో భార్యకు అనుమానం వచ్చింది. అతడు గురించి వాకబు చేయడం మొదలు పెట్టింది. ఈ క్రమంలోనే భర్త ఐఏఎస్ ధ్రువపత్రంతోపాటు రేడియాలజిస్ట్ సర్టిఫికెట్ నకిలీవని శ్రావణి గుర్తించింది. ఇంత జరిగిన తర్వాత కూడా సందీప్ కుమార్ అదనపు కట్నం తీసుకురావాలని భార్యను వేధిస్తుండడంతో ఆమె బాచుపల్లి పోలీసులకు ఇటీవల ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడితోపాటు అతడి తల్లిదండ్రులను అదుపులోకి తీసుకుని బుధవారం న్యాయస్థానంలో హాజరు పరిచారు. మరో నిందితురాలు లక్ష్మీ సాహితీ పరారీలో ఉన్నట్లు సిఐ జే ఉపేందర్ వెల్లడించారు..

## ప్రేమోన్మాది
# సురేష్ ఆత్మహత్య

**విజయనగరం :** 9వ తరగతి అమ్మాయిని ప్రేమ పేరుతో వేధించి ఆమెను చంపేసిన సైకో సురేష్ పాపం పండింది.. అనకాపల్లిలో ప్రేమోన్మాది సురేష్ ఆత్మహత్య చేసుకున్నాడు.. రాంబిల్లి మండలం కొప్పుగుండుపాలెంలో సురేష్ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు.. గ్రామ సమీపంలోని గడ్డి తోటలో మృతదేహం కనిపించింది. బ్లాక్‌కలర్ టీషర్ట్, ట్రాక్ ప్యాంట్‌తో ఉన్న డెడ్‌బాడీని గుర్తించి స్థానికులు పోలీసులకు చెప్పారు.. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని సురేష్ కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని మృతదేహం సురేష్ దిగా గుర్తించారు. అనంతరం కొప్పుగుండుపాలెం సమీపంలోని గడ్డి తోటలోనే అధికారులు మృతదేహానికి పంచనామా చేస్తున్నారు.. విషంతాగి ఆత్మహత్య చేసుకున్నట్టు స్పాట్‌లో ఆధారాలు లభించినట్లు పోలీసులు తెలిపారు. డీకంపోజ్ స్థితిలో సురేష్ మృతదేహం ఉందని .. వాసన వస్తున్నట్లు తెలిపారు.శనివారం సాయంత్రం ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికను హత్య చేసి పారిపోయిన సురేష్ చివరికి ఇలా సూసైడ్ చేసుకున్నాడు. ఇతని ఆచూకి చెప్పినవాళ్లకు 50 వేలు రివార్డును కూడా పోలీసులు ప్రకటించారు. చివరికి సురేష్ సుసైడ్ చేసుకోవడం సంచలనంగా మారింది. హత్య చేసిన తర్వాత నిందితుడు అదే డ్రెస్ లో పారిపోయినట్టు రెండు రోజుల క్రితం పోలీసులు ప్రకటించడంతో స్థానికులు అతనేనని పోలీసులకు సమాచారం ఇచ్చారు.తొమ్మిదో తరగతి చదువుతున్న బాలిక (13).. రాంబిల్లి మండలం కొప్పు గుండు పాలెంలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటుంది. అనకాపల్లి జిల్లా కసింకోట సురేష్ అమ్మమ్మ గ్రామానికి వస్తూ బాలిక పై కన్నేశాడు.. ఈ క్రమంలో వేధింపులు ఎక్కువ కావడంతో కుటుంబసభ్యులు సురేష్ పై ఫిర్యాదు చేశారు. అనంతరం జైలుకెళ్లిన సురేష్ .. బెయిల్ పై బయటకు వచ్చి బాలికను హత్య చేసాడు.. తల్లిదండ్రులు ఉద్యోగానికి వెళ్లిపోగా.. శనివారం స్కూల్ నుంచి వచ్చిన బాలిక.. నానమ్మ ఇంటికి వెళ్లి అక్కడ తాళాలు తీసుకుని? తన ఇంటికి వెళ్ళింది. కాసేపటికి నానమ్మ కాంతం కూడా మనమరాలు వెళ్లిన ఇంటికి బయలుదేరింది. ఆ సమయంలో ఇంటి తలుపులు వేసి ఉండడాన్ని గమనించి.. తలుపు తట్టింది. ఎంతకీ తీయకపోయేసరికి? కాస్త గట్టిగా అరిచింది. దీంతో తలుపులు తీసిన నిండితుడు సురేష్.. బాలిక నాన్నమ్మ కాంతంను తోసి పారిపోయాడు. లోపలకు వెళ్లి చూసేసరికి ఆ రక్తపు మడుగులో పడి ఉంది ఆ బాలిక. ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయింది. గత కొంతకాలంగా వెంటపడుతున్న సురేష్ ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. రివార్డు కూడా ప్రకటించారు.

# జులై మూడో వారంలో నీట్ కౌన్సిలింగ్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) నీట్ యూజీ కౌన్సిలింగ్ జులై మూడో వారంలో నిర్వహిస్తామని, తిరిగి పరీక్షను నిర్వహించలేమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో బుధవారం అఫిడ్‌విట్ దాఖలు చేసింది. నీట్‌లో అక్రమాలు, అవకతకలు జరిగినట్టు దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టిన మర్నాడే కేంద్రం తన నిర్ణయం వెల్లడించడం గమనార్హం. నీట్ యూజీ ప్రశ్నాపత్రం లీక్ అయిన విషయం వాస్తవమేనని, పరీక్ష సమగ్రతను దెబ్బతీశారని నిర్ధారణ అయినా లేదా నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా తిరిగి తాము పరీక్ష నిర్వహణకు ఆదేశిస్తామని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఫలితాల సమగ్ర విశ్లేషణలో పెద్ద ఎత్తున అవకతవకలు జరగలేదని లేదా స్థానిక అభ్యర్థులు లబ్ధిపొందినట్లు ఆధారాలు లేవని కోర్టుకు సమర్పించిన అఫిడ్‌విట్‌లో కేంద్రం పేర్కొంది. మళ్లీ పరీక్ష నిర్వహించే ఉద్దేశం లేదని కూడా తన వైఖరిని పునరుద్ఘాటించింది. నిరాధారమైన అనుమానాల ఆధారంగా పరీక్షను రద్దుచేస్తే మే 5న పరీక్షకు హాజరైన దాదాపు 24 లక్షల మంది విద్యార్థులపై భారం పడుతుందని అభిప్రాయపడింది.అలాగే, నీట్-యూజీ కౌన్సెలింగ్ ప్రక్రియను జూలై మూడో వారం నుంచి నాలుగు దశల్లో ప్రారంభించాలని భావిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. ఏ అభ్యర్థి అయినా అవకతవకలకు పాల్పడినట్లు తేలితే, వారి ప్రవేశాన్ని రద్దుచేస్తామని వివరించింది. అవకతవకలు, పేపర్ లీకేజీని దృష్టిలో ఉంచుకుని పరీక్షను మళ్లీ నిర్వహించాలని కొందరు పిటిషనర్లు డిమాండ్ చేయగా, మరికొందరు పరీక్షను రద్దుచేయవద్దని పిటిషన్ వేశారు. నీటీ యూజీ డేటాపై ఐఐటీ మద్రాస్ నిపుణులు సాంకేతిక విశ్లేషణను నిర్వహించారని, సామూహిక మాల్‌ప్రాక్టీస్ లేదా పెద్ద సంఖ్యలో అభ్యర్థులకు ప్రయోజనం చేకూర్చే సూచనలు కనిపించలేదని కేంద్రం తన అఫిడవిట్‌లో పేర్కొంది. విద్యార్థులు పొందిన మార్కులలో ప్రత్యేకంగా 550 నుంచి 720 వరకు పెరుగుదల ఉందని డేటా వెల్లడించింది. ఈ పెరుగుదలకు సిలబస్‌లో 25% తగ్గింపు కారణమని కేంద్రం వెల్లడించింది. ఎక్కువ స్కోర్‌లు చేసినవారు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడే అవకాశం చాలా తక్కువ ఉందనే సూచనలు ఉన్నాయని వివరించింది.నీట్‌లో అక్రమాలు జరిగాయా? లేదా? అనేది సాంకేతికత విశ్లేషణ ద్వారా తేల్చాలని ఐఐటీ మద్రాస్‌కు కోరినట్టు కేంద్రం తెలిపింది. కాగా, గతంలో సమర్పించిన అఫిడ్‌విట్‌లోనూ ఇదే అంశాలను కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు, ఈ అంశంపై సీబీఐ విచారణ కూడా కొనసాగుతున్నట్టు అఫిడ్‌విట్‌లో తెలియజేసింది. మరోవైపు, లీక్ అయిన పేపర్ ఎంతమందికి చేరింది? ఎలా చేరింది? లీకేజీతో లబ్ధిపొందిన విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఎందరి ఫలితాలను విత్ హెల్డ్‌లో ఉంచారు? వీటికీ సమాధానాలు కావాలని వీటన్నింటిపైనా సమగ్ర దర్యాప్తు జరగాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# బీఆర్ఎస్ బుజ్జగింపులు విఫలం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయ పరిణామాలు రోజు రోజుకు మరింత ఆసక్తికరంగా మారుతున్నాయి. రేవంత్ రెడ్డి మొదలుపెట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా ఇప్పటికే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఏడుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకోగా ఇప్పుడు మరో ఎమ్మెల్యే షాక్ ఇచ్చారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కూడా కాంగ్రెస్ గూటికి చేరుకునేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే కాంగ్రెస్ నాయకత్వంతో చర్చలు పూర్తయ్యాయని కండువా కప్పుకోవటమే తరువాయిగా మారిందని తెలుస్తోంది. నేడు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. ప్రకాష్ గౌడ్‌తో పాటు మరో ఇద్దరు మున్సిపల్ ఛైర్మన్లు కూడా కాంగ్రెస్ గూటికి చేరుకోనున్నారు. గత మూడు నెలల క్రితమే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కూడా కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు సిద్ధమయ్యారన్న వార్తలు చక్కర్లు కొట్టాయి. కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు కూడా పూర్తయ్యాయని ఇక కండువా కప్పుకోవటమే తరువాయి అన్న సందర్భంలో బీఆర్ఎస్ పెద్దలు రంగంలోకి దిగారు. ప్రకాష్ గౌడ్‌తో మంతనాలు జరిపారు. బీఆర్ఎస్ పార్టీని వీడొద్దంటూ బుజ్జగింపులు జరిపారు. దీంతో ప్రకాష్ గౌడ్ మనసు మార్చుకోవటంతో చేరికకు అప్పుడు బ్రేక్ పడింది. కట్ చేస్తే ఇప్పుడు మళ్లీ బీఆర్ఎస్ నాయకత్వానికి షాక్ ఇస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. మొత్తానికి నాటకీయ పరిణమాల మధ్య ప్రకాష్ గౌడ్ చేరికపై క్లారిటీ వచ్చింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల సమయంలోనే కొందరు బీఆర్ఎస్ ఎంపీలు, నేతలు కాంగ్రెస్, బీజేపీల్లో చేరారు. ఆ తర్వాత వరుసగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఇప్పటి వరకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు, 8 మంది ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీలో చేరడం గమనార్హం. తాజాగా, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కూడా హస్తం గూటికి చేరుతున్నారు. ప్రస్తుతం తిరుపతి పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి చేరుకుంటారు. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా కాంగ్రెస్ కండువా కప్పుకుంటారని సమాచారం. మరోవైపు, 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరతారంటూ రాష్ట్ర మంత్రులు చెబుతుండటం గమనార్హం.

# తెలంగాణ ఆదాయంపై టార్గెట్‌లు

ఈ సమావేశంలో పాల్గొన్నారు. సచివాలయంలో దాదాపు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా ఈ సమావేశంలో వివిధ అంశాలను చర్చించారు.

### ఆదాయంలో నెలవారీ టార్గెట్ రీచ్ అవ్వాలి

ఎంచుకున్న వార్షిక లక్ష్యంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకు వచ్చిన ఆదాయం అంత ఆశాజనకంగా లేదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకా నెలా మంత్లీ టార్గెట్ ను నిర్దేశించుకొని రాబడి సాధించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

### ప్రతి నెలా సమీక్ష

ఇకపై ప్రతి నెలా మొదటి వారంలో నిర్ణీత ఆదాయ లక్ష్యాలపై తాను సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. నెలవారీ సమీక్షతో పాటు ప్రతి శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సంబంధిత శాఖల లక్ష్య సాధన పురోగతిపై సమావేశమవుతారని చెప్పారు. ప్రధానంగా రాష్ట్రానికి ఆదాయం తెచ్చిపెట్టే జీఎస్టీ ఆదాయం పెంచుకునే చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. జీఎస్టీ రాబడి పెంచేందుకు వాణిజ్య పన్నుల శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, పక్కాగా ఆడిటింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. జీఎస్టీ చెల్లింపుల విషయంలో ఎవరినీ ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. పెట్రోలు, డీజిల్ పై వాట్ ద్వారా వచ్చే ఆదాయం తగ్గిందని, ప్రత్యామ్నాయంగా ఏవియేషన్ ఇంధనంపై ఉన్న పన్నును సవరించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను సూచించారు. ఎన్నికలప్పుడు మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినప్పటికీ అంతమేరకు ఆదాయం పెరగకపోవటానికి కారణాలను సీఎం ఆరా తీశారు. అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలని, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను అరికడితే ఆదాయం పెరిగే అవకాశముందని చర్చ జరిగింది. డిస్టిలరీస్ నుంచి మద్యం అడ్డదారి పట్టకుండా నిఘా పెట్టాలని, అందుకు అవసరమైన అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సీఎం ఆదేశించారు.

### ఆరు నెలల్లో స్థిరాస్తి రేట్లు పైపైకి

రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్మెంట్ ప్రాజెక్టులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని సమావేశంలో చర్చ జరిగింది. ఈ ఆరు నెలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో అటు కమర్షియల్ నిర్మాణాలు పెరిగాయని, గృహ నిర్మాణాలు కూడా అదే వరుసలో పుంజుకుంటాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాష్ట్రంలో భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయని, అదే స్థాయిలో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరిగేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇసుక, ఖనిజ వనరుల ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను అరికట్టాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగించేందుకు పరిమిత కాలం పన్ను సబ్సిడీ అమలైందని, తిరిగి పన్ను వసూలు చేయటం ద్వారా వాహనాల అమ్మకాలపై ఏమైనా ప్రభావం పడిందా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

**తిరుపతి** తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు బుధవారం నాడు తిరుచానూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. పోలీసుల యొక్క పనితీరును సమీక్షించి, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. కొత్త చట్టాల రిజిస్టర్ లను పరిశీలించి, తగిన సూచనలు చేశారు. గంజాయి మరియు సంఘ విద్రోహ శక్తుల కార్యకలాపాలపై గట్టి నిఘా పెట్టాలి. రాత్రిపూట గస్తీలు సమర్ధవంతంగా చేయాలి.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా కట్టడి చేయాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. బ్లాక్ స్పాట్లను గుర్తించి వార్నింగ్ సిగ్నల్ వ్యవస్థ, సూచిక బోర్డులు, స్టాపర్లు ఏర్పాటు చేయాలి. ఫిర్యాదుదారులతో గౌరవంగా మాట్లాడి, వారి యొక్క సమస్యను అడిగి తెలుసుకోవాలి. ఫిర్యాదు అందిన వెంటనే విచారణ జరిపి పరిష్కారం మార్గం చూపాలని అన్నారు..

# పల్లెటూర్లలో రోడ్లకు ఇక మహర్దశ

పడుతున్న ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు కూడా జారీ చేశారు. అసలేంటీ ఆ ఇచ్చిన మాట, శుభవార్త అనుకుంటున్నారా. అదేనండి ఏపీ ప్రజలకు తలనొప్పిగా మారిన రోడ్ల సమస్యను తీర్చేందుకు పవన్ కళ్యాణ్ కంకణం కట్టుకున్నారు. గత ప్రభుత్వంలో కూడా పదే పదే రోడ్ల సమస్యపై గళమెత్తిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ సమస్య పరిష్కారానికి నడుం బిగించారు. ఇటీవల పిఠాపురానికి వచ్చిన సమయంలోనూ.. అదే విషయాన్ని పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు కూడా. ఎన్టీఏ ప్రభుత్వంలో తనకు కేటాయించిన కీలక శాఖలపై పవన్ కళ్యాణ్ వరుసగా సమీక్షలు నిర్వహిస్తూ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈ క్రమంలోనే.. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఏఐఐబీ ప్రతినిధులతో సమావేశమైన పవన్ కళ్యాణ్ గ్రామీణ రహదారుల నిర్మాణంపై లోతుగా చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామాలకు రహదారుల అనుసంధానంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తేనే ప్రగతి సాధ్యమని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. రూ.4,976 కోట్ల నిధులతో 7,213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. 250 మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికీ రహదారి అనుసంధానం చేయాలని అధికారులను పవన్ కళ్యాణ్ ఆదేశించారు.మ్యాచింగ్ గ్రాంట్ 10 శాతానికి తగ్గించేలా కేంద్రంతో మాట్లాడుతామని పవన్ కళ్యాణ్ తెలిపారు. గ్రామాల్లో రహదారుల నిర్మాణం వల్ల పేదరిక నిర్మూలనతో పాటు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు మెరుగవుతాయని వివరించారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు మరింత కోరదామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బిల్లుల చెల్లింపులో జాప్యం జరిగిందని ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణ ప్రక్రియ కుంటుబడిందని విమర్శించారు. ఇక పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం పనుల్లో పారదర్శకతను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో సమీక్షిస్తామని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక పోర్టల్ అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు వీలుగా ఆ పోర్టల్‌లో ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాల్సిన 30 శాతం మ్యాచింగ్ గ్రాంట్‌ను 10 శాతానికి తగ్గించే విధంగా అవసరమైన మార్పులు చేయాలని కేంద్రం ప్రభుత్వాన్ని కోరతామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు.

# 2026 కల్లా అందుబాటులోకి బోగాపురం ఎయిర్ పోర్టు

విశాఖపట్నం %-% విజయనగరం కలిసిపోతున్నాయన్నారు. భవిష్యత్తులో విశాఖ, శ్రీకాకుళం కూడా కలిసిపోతాయని జోస్యం చెప్పారు. విశాఖపట్నానికి మెట్రో రావాల్సి ఉందని రాబోయే రోజుల్లో కుప్పం సహా ఐదు విమానాశ్రయాలు నిర్మిస్తామన్నారు.

### నిర్మాణ పనుల్ని హెలికాప్టర్ ద్వారా పరిశీలించిన చంద్రబాబు

విమానాశ్రయం పూర్తైతే ఈ ప్రాంతం ఎకనమిక్ హబ్‌గా మారుతుందని చుట్టుపక్కల ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. భోగాపురం వరకు బీచ్ రోడ్డు నిర్మాణం జరగాల్సి ఉందని పారిశ్రామిక ప్రాంతంగా ఎదగడానికి భోగాపురంకు మంచి అవకాశాలున్నాయన్నారు. జాతీయ రహదారి నుంచి విమానాశ్రయానికి రోడ్ల కనెక్టివిటీని పెంచుతామని ప్రకటించారు. గత ప్రభుత్వ వైఖరి వల్ల ఎన్నో అంశాలు మళ్లీ మొదటికి వస్తున్నాయని వాటన్నింటినీ పరిష్కరించుకోవాల్సి ఉన్నారు. బోగాపురం పూర్తి చేయించే బాధ్యత కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుపై ఉందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం కీలకమన్నారు. అంతకు ముందు ఎయిర్ పోర్టు నిర్మాణ పనుల్ని హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు.

# తెలంగాణకు మరో అమెరికా దిగ్గజం

తెలంగాణలో ఎలక్ట్రానిక్, ఇతర ఉత్పత్తుల కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు మైక్రోలింగ్ నెట్‌వర్క్ ముందుకొచ్చినట్టుగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో మైక్రోలింక్ పరిశ్రమల క్లస్టర్‌ను ప్రారంభిస్తుందని చెప్పుకొచ్చారు. గురువారం రోజున సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబుతో మైక్రోలింక్ గ్లోబల్ ప్రతినిధులతో పాటు.. భారతీయ భాగస్వామి పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ రంగారావు సమావేశమయ్యారు. వచ్చే మూడేళ్లలో రూ.500 కోట్ల పెట్టుబడితో ఎలక్ట్రానిక్, ఐటీ, నిర్మాణరంగ పరికరాలను మైక్రోలింగ్ నెట్‌వర్క్ ఉత్పత్తి చేస్తుందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ క్లస్టర్ ఏర్పాటు వల్ల 700 మందికి ఉపాధి లభించే అవకాశాలున్నాయని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన సమయంలో.. మైక్రోలింక్ నెట్ వర్క్ యాజమాన్యంతో జరిపిన చర్చలు సఫలమయ్యాయని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. అనంతరం తెలంగాణలో పెట్టుబడులకు అంగీకరించిందని మంత్రి తెలిపారు. డేటా ట్రాన్స్‌మిషన్, నెట్‌వర్కింగ్ కేబుల్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మల్టీ లెవెల్ పార్కింగ్ మిషన్ల ఉత్పత్తిలో మైక్రోలింక్ నెట్ వర్క్ గ్లోబల్ లీడర్‌గా ఉంది. ఇప్పుడా కంపెనీ పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో పరిశ్రమలను ఏర్పాటు చేస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణలో నైపుణ్యం ఉన్న సిబ్బందికి కొరత లేదని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇలాంటి దిగ్గజ కంపెనీలు రావటం వల్ల వాళ్లందరికీ మంచి అవకాశాలు దొరుకుతాయని చెప్పుకొచ్చారు. కాగా మైక్రోలింక్ నెట్‌వర్క్ సమావేశంలో పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ రంగారావు, డైరెక్టర్ నమ్యుత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధర్మరాజు చక్రవరం, మైక్రోటెక్ గ్లోబల్ ప్రతినిధులు డెనిస్ మొటావా,సియాన్ ఫిలిప్స్, జో జోగ్భి, అశోక్ పెర్సోత్తమ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌కి కేటీఆర్ లేఖ

తాను ఎన్ని ప్రయత్నాలు చేసినా, కేంద్రం నుంచి సరైన స్పందన రాలేదని కేటీఆర్ ఆక్షేపించారు.కేంద్రమంత్రులు స్మృతి ఇరానీ, అరుణ్ జైట్లీ వంటి అనేక మందిని స్వయంగా కలిసినా దక్కింది శూన్యమని కేటీఆర్ వాపోయారు. ఈ అంశంలో సహకారం అందించాలని కోరినా బండి సంజయ్ పట్టించుకోలేదని కేటీఆర్ ఆరోపించారు. రెండోసారి ఎంపీ కావటం, కేంద్రంలో మంత్రిగా కూడా పదవి దక్కటంతో సిరిసిల్ల నేతన్నలకు సేవ చేసేందుకు సరైన సమయమని గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో సిరిసిల్ల ప్రాంతానికి మెగా పవర్ లూమ్ కస్టర్‌ను ప్రకటించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కేటీఆర్ కోరారు.దీనికి కేంద్రమంత్రి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్‌కు నేతన్నలు ఇన్నాళ్లకు గుర్తు వచ్చారా? అని ఎద్దేవా చేశారు. సిరిసిల్లకు గత పదిహేనేళ్లుగా కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారని వ్యాఖ్యానించారు. మీ హయాం నుంచి నేతన్నల ఆకలి చావులు కొనసాగుతున్నాయని విమర్శించారు. అలాంటప్పుడు మీరు నేతన్నలను సంక్షోభం నుంచి ఎందుకు గట్టెక్కించలేదో చెప్పాలన్నారు.బతుకమ్మ పండుగకు సంబంధించిన బకాయిలు చెల్లించకుండా పవర్ లూమ్ సంస్థలు మూతబడేలా చేసింది మీరు కాదా? అని మండిపడ్డారు. ప్రధానమంత్రి తెలంగాణకు మెగా టెక్స్ టైల్ పార్కును ప్రకటించినప్పుడు మీకు సిరిసిల్ల గుర్తుకు రాలేదా? అని నిలదీశారు. సిరిసిల్ల నేతన్నలను సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు తాను శాయశక్తులా ప్రయత్నిస్తానన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ఎలాంటి ఆందోళన వద్దు

గురువారం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించారు. ఉక్కు ఉత్పత్తి సహా అన్ని విభాగాలను పరిశీలించారు. ఆయా విభాగాల వివరాలను కేంద్ర మంత్రికి అధికారులు వివరించారు. ప్లాంట్స్ సందర్శన అనంతరం కుమార స్వామి మీడియాతో మాట్లాడారు. 'విశాఖ స్టీల్ ప్లాంట్ దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. ఉక్కు పరిశ్రమపై అనేక మంది ఆధారపడి ఉన్నారు. ప్రజలు, సిబ్బంది ఎలాంటి ఆందోళనలు చెందొద్దు. విశాఖ ప్రైవేటీకరణకు అవకాశం లేదు. ఇక్కడ పరిశీలించిన ప్రతీ అంశాన్ని నోట్ చేసుకున్నా. ప్రధాని మోదీకి అన్ని అంశాలను వివరిస్తా. ఆయన ఆశీస్సులతో పరిశ్రమలో వంద శాతం సామర్థ్యంతో ఉత్పత్తి జరుగుతుంది.' అని కుమార స్వామి స్పష్టం చేశారు.

### దుష్ప్రచారాలు నమ్మొద్దు

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ విషయంలో కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారాలు చేస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారి మాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఎలా కాపాడుకోవాలో ఆలోచిస్తున్నామని తెలుగు వారు ఆత్మగౌరవం కోసం పుట్టిన పరిశ్రమ, ఆంధ్రుల హక్కు అని చెప్పి సాధించుకున్న ఫ్యాక్టరీని వదులుకునేది లేదని స్పష్టం చేశారు. అబద్ధాలు చెప్పే రాజకీయ పార్టీ అసత్య ప్రచారం తప్ప ఏమీ చేయలేదని మండిపడ్డారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు తాను ఒప్పుకొన్నాననే ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా గొర్రెపిల్ల, కుక్కపిల్ల కథను ఉద్ఘాటించారు. గొర్రెపిల్లను తీసుకెళ్తుంటే కుక్క పిల్లని తీసుకెళ్తున్నావంటూ ఒకరు అంటారని ఆ తర్వాత మరొకరు, ఇంకొకరు సైతం అలాగే అంటారని చెప్పారు. దీన్ని నమ్మిన గొర్రె పిల్లను తీసుకెళ్లే వ్యక్తి అది కుక్క పిల్లే అని నమ్మి వదిలేస్తే దాన్ని వారు కాజేస్తారని, వైసీపీ వాళ్లు సైతం ఇలాగే చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడతామని స్పష్టం చేశారు.

### విశాఖను దోచేశారు

ఆర్థిక ఉగ్రవాదులు విశాఖను దోచేశారని చంద్రబాబు మండిపడ్డారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా ఆయన అనకాపల్లి జిల్లా దార్లపూడిలోని పోలవరం ఎడమ కాలువను పరిశీలించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేస్తే జిల్లా అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తికి రూ.800 కోట్లు ఖర్చవుతుంది. గోదావరి జలాలు అనకాపల్లి జిల్లాకు రావాలి. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు వంశధార వరకూ వెళ్తుంది. గోదావరి, కృష్ణా, వంశధార, పెన్నా నదులకు అనుసంధానం చేయాలి. దీంతో రాష్ట్రంలో కరువు అనేది ఉండదు. వైసీపీ హయాంలో అనకాపల్లి జిల్లాలో 3 చక్కెర కర్మాగారాలు పడకేసే పరిస్థితికి తీసుకొచ్చారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వ కర్తవ్యం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నింటినీ నెరవేరుస్తాం.' అని సీఎం పేర్కొన్నారు.

# స్టీల్ ప్లాంట్‌పై నివేదిక ఇస్తాను

## - కేంద్రమంత్రి కుమార స్వామి

**విశాఖపట్నం** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ అంశాన్ని కేంద్ర మంత్రి కుమారస్వామి తోసిపుచ్చారు. పరిశ్రమ పునరుద్ధరణకు ప్రధానికి నోట్ సమర్పిస్తాను. ఈ ప్లాంట్ దేశ ఆర్థిక అభివృద్ధి కి సహాయపడుతుంది అని అర్థమైంది. అధ్యయనం కోసం స్టీల్ ప్లాంట్ కు వచ్చాను. ఇక్కడ పరిస్థితిని ప్రధానికి నివేదిస్తాను. కార్మిక కుటుంబాలు, జీవనోపాధి కోసం ఈ ప్లాంట్ పైన ఆధారపడి వాళ్ళ అభిప్రాయాలు నాకు అర్థం అయ్యింది. ఈ ప్లాంట్ ను పరిరక్షించడం మా బాధ్యత. ప్రధానమంత్రి అశీసులు, సహాయం తో ఈ ప్లాంట్ 100% సామర్థ్యం తో ఉత్పత్తి చేస్తుందని అన్నారు.

# ప్రేమ వ్యవహారంలో తల్వార్‌తో దాడి

## - దంపతుల మృతి..కొడుకు కూతురుల పరిస్థితి విషమమం

**వరంగల్** వరంగల్ జిల్లాలో దారుణం జరిగింది. పాపయ్యపేట శివారు పదహారు చింతల్ లో తల్లిదండ్రులు బానోతు శ్రీనివాస్ బానోతు సుగుణతో పాటు కుమారుడు మదన్, కూతురు దీపిక పై తల్వార్ తో దాడి జరిగింది.

ఈ దాడిలో బానోతు సుగుణ అక్కడికక్కడే మృతిచెందగా... శ్రీనివాస్ నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు. కుమారుడు, కూతురు తీవ్ర గాయాలు పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజిఎం కి తరలించారు. ప్రేమ వ్యవహారంలో మేకల బన్నీ అనే వ్యక్తి ఈ దారుణానికి పాల్పడ్డట్టు బంధువులు ఆరోపించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అన్యమత పాలనపోయి గోవిందుడి పాలన వచ్చింది

**తిరుమల** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం నాడు పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తరువాత అయన మాట్లాడుతూ హాట్ కామెంట్స్ చేసారు. ఏపీలో గత పాలకులు వీరప్పన్ వారసులు. నిలువు నామాలతో ప్రజలకు పంగ నామాలు పెట్టారు. ఎర్రచందనం దోపిడీతో సర్కార్ కే అప్పులిచ్చే స్థాయికి ఎదిగారు. శేషాచల కొండల్లో ఎర్రచందనం దోపిడీపై నివేదిక కోరతాం. నాస్తికులకు, అన్యమతస్థులకు పదవులిచ్చి తిరుమల పవిత్రతకు భంగం కలిగించారు. నివేదిక ఆధారంగా జాతీయ సంపదను దోచుకున్న వారిపై చర్యలు తీసుకుంటామం. ఏడుకొండలను రెండు కొండలుగా మార్చాలనుకున్న అన్యమత పాలన పోయింది. అన్యమత పాలన పోయి గోవిందుడి పాలన వచ్చిందని అన్నారు.

# ట్యాంకర్ బోల్తా?

**పెద్దాపురం** అత్యంత ప్రమాదకరమైన టోలిన్ లిక్విడ్ తో వెళ్తున్న టాంకర్ బోల్తా కొట్టిన ఘటన కాకినాడ జిల్లా పెద్దాపురం జంక్షన్ వద్ద చోటుచేసుకుంది. కాకినాడ పోర్ట్ నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ట్యాంకర్ రోడ్డు పక్కన ఉన్న హై టెన్షన్ కరెంట్ స్తంభాన్ని ఢీ కొట్టి బోల్తా కొట్టింది. సమాచారం తెలుసుకున్న పెద్దాపురం పోలీసులు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చారు.

అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పెను ప్రమాదం పొంచి ఉందని గ్రహించి మూడు అగ్నిమాపక శకటాలను సంఘటన స్థలంలో ఉంచారు. ఎటువంటి ప్రమాదం జరిగిన నివారణ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పెద్దాపురం అగ్నిమాపకధికారి జగన్నాధ రావు తెలిపారు. అయితే జన సంచారం లేని ప్రదేశం కావడంతో పెను ప్రమాదం తప్పిందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ట్యాంకర్ లో ఉన్న 11 టన్నుల లిక్విడ్ గాల్లో కలిసిందని ట్యాంకర్ లో ఉన్న 11 టన్నుల లిక్విడ్ ను ఎయిర్ ప్రెజర్ ద్వారా మరో ట్యాంకర్ కు డంప్ చేస్తున్నారు

# టీచర్ దెబ్బలకు అపస్మారకస్థితిలో ఏడవ తరగతి విద్యార్థి

**కొవ్వూరు** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమార దేవం జడ్పీ హైస్కూల్లో విషాద సంఘటన చోటుచేసుకుంది. అల్లరి చేస్తున్నాడు అంటూ ఏడవ తరగతి విద్యార్థిపై టీచర్ దాష్టికం ప్రదర్శించింది. దీంతో విద్యార్థి అపస్మారకస్థితికి వెళ్లడంతోపాఠశాలలోవివాదాస్పదం అయింది.కొవ్వూరు మండలం కుమారదేవం జడ్పీ హైస్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి పై సోషల్ టీచర్ అయినాల వెంకటలక్ష్మి అల్లరి చేస్తున్నాడంటూ తన దగ్గర ఉన్న ఫైబర్ ప్లాస్టిక్ స్కేలుతో గుండెలపై కొట్టడంతో కింద పడిపోయిన విద్యార్థి అపస్మారక స్థితికి చేరుకున్నాడు.

దీంతో కంగుతిన్న ఉపాధ్యాయులు ఒక ఉపాధ్యాయుడిని ఆస్పత్రి తరలించమని సలహా ఇవ్వడంతో ఆయన హుటాహుటిన కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ప్రధానోపాధ్యాయురాలు వెంటనే విద్యార్థిని పాఠశాలకు తీసుకురావాల్సిందిగా ఆదేశించడంతో ఉపాధ్యాయుడు తిరిగి చికిత్స చేయించకుండానే పాఠశాలకు తరలించారు. అనంతరంపాఠశాల ప్రాథమిక చికిత్స చేయించిన ఉపాధ్యాయులు విద్యార్థిని ఇంటికి పంపించారు. ఇంటికి వెళ్లిన విద్యార్థి తల్లిదండ్రులకు విషయం చెప్పి తనకుగుండెల్లో నొప్పి వస్తుందనిచెప్పడంతో తల్లిదండ్రులు కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అపస్మారక స్థితిలోకి చేరిన తమ కుమారుడిని పరిస్థితి తమకు తెలియజేయకుండా ఉండడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించిన తల్లిదండ్రులు బాధ్యురాలైన వెంకటలక్ష్మి పై చర్యలు తీసుకోవాలంటూ కొవ్వూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు...

# శ్రీశైలం టోల్గేట్ చెక్ పాయింట్ వద్ద చిరుతపులి సంచారం

## - కుక్కను చంపిన చిరుత పులి

**శ్రీశైలం** శ్రీశైలం టోల్గేట్ చెకింగ్ పాయింట్ వద్ద అర్ధరాత్రి చిరుతపులి సంచారం కలకలం రేపింది అటవీప్రాంతంలో నుండి చిరుతపులి బయటకు వచ్చి టోల్గేట్ చెకింగ్ పాయింట్ వద్ద చిరుత పులి కుక్కను చంపి అటవీలోకి తీసుకెళ్లింది.దర్శనార్థం భక్తులు వెళ్లే మార్గంలోని రోడ్డుపై చిరుత పులి కుక్కని చంపి తీసుకెళ్లడంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. అదే సమయంలో అటుగా వెళుతున్న కొందరు భక్తులు తమ వాహనాలలో కూర్చొని కారు లైట్లు చిరుతపులి ఉన్న వైపు వేసి తమ సెల్ ఫోన్లలో వీడియో చిత్రీకరించారు వీడియో తీస్తున్న క్రమంలో భక్తుల అరుపులు శబ్దం మిన్న చిరుత పులి గోడ పైనుండి కిందకు దూకి పక్కనే ఉన్న అటవీప్రాంతంలోకి వెళ్లిపోయింది. రాత్రి సమయం కావడంతో భక్తులు ఎవరు అటువైపు వెళ్లకపోవడం పైగా చీకటిగా ఉండటంతో చిరుతపులి బయటకు వచ్చినట్లు భావిస్తున్నారు.చిరుత పులి సంచారం గురించి శ్రీశైలం అటవీశాఖ రేంజర్ నరసింహులుకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి హుటాహుటిన అటవీశాఖ సిబ్బందిని అలర్ట్ చేశారు...

# మందుబాబులు.. సీసాలు పగలకొట్టకండి


**విజయనగరం** విజయనగరం జిల్లా తెర్లం మండలం నందబలగ హైస్కూల్లో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు వినూత్న నిరసన తెలిపాడు. గ్రామంలో కొందరు మందు బాబులు పాఠశాలలో మద్యం సేవించి సీసాలు పగలగొట్టడంతో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామం అంతా దప్పు కొడుతూ తిరిగి మందు బాబులకు ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మోహన్ రావు వినూత్న నిరసన తెలిపారు. ఉపాధ్యాయుడు పిల్లలు కలిసి చేసిన వినూత్న నిరసన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. సోషల్ మీడియా ప్రేక్షకులు మందుబాబులకు మాటలతో చురకలు పెడుతున్నారు.

# గేమ్ ఛేంజర్‌తో నా కల నెరవేరింది

## దర్శకుడు శంకర్ ఆసక్తికర ప్రకటన

రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిస్తున్న చిత్రం 'గేమ్ ఛేంజర్' సినిమా గురించి దర్శకుడు శంకర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన మరో చిత్రం 'భారతీయుడు 2' ప్రచారంలో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. 'నేను తెరకెక్కించిన తమిళ చిత్రాలకు తెలుగులోనూ మంచి ఆదరణ దక్కింది. అందుకే నేరుగా తెలుగులోనే ఓ సినిమా తీయాలని ఎప్పుడూ అనుకుంటూ ఉండేవాణ్ని. ఆ మేరకు చేసిన కొన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఎట్టకేలకు 'గేమ్ ఛేంజర్'తో నా కల నెరవేరుతోంది. కార్తీక్ సుబ్బరాజు కథతో దీన్ని రూపొందిస్తున్నా. ఇది పూర్తిస్థాయి యాక్షన్ చిత్రం. నా నుంచి ఇలాంటి మాస్ సినిమా వచ్చి చాలా కాలమైంది' అని పేర్కొన్నారు. సంబంధిత విజువల్స్‌ను రామ్‌చరణ్ ఫ్యాన్స్ నెట్టింట పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తంచేస్తున్నారు. 'గేమ్ ఛేంజర్' మాస్ ఫిల్మ్ అంటూ ఎమోజీలు జత చేస్తున్నారు. ఈ సినిమాలో చరణ్ ద్విపాత్రాభినయం చేశారని సమాచారం. కియారా అద్వాణి హీరోయిన్. అంజలి, శ్రీకాంత్, ఎస్‌జే సూర్య, నవీన్‌చంద్ర కీలక పాత్రలు పోషించారు. హీరో పాత్రకు సంబంధించిన చిత్రీకరణ ఇటీవల పూర్తయింది. దాదాపు 10 రోజుల షూటింగ్ మిగిలిఉందని శంకర్ ఇటీవల ప్రెస్‌మీట్‌లో చెప్పారు. ఫైనల్ ఎడిటింగ్ అయ్యాక రిలీజ్ డేట్ ప్రకటిస్తామని తెలిపారు. కమల్ హాసన్ కథానాయకుడిగా ఆయన తెరకెక్కించిన 'భారతీయుడు 2' శుక్రవారం బాక్సాఫీసు ముందుకురానుంది. 1996లో వచ్చిన 'భారతీయుడు'కి సీక్వెల్ ఇది. సిద్ధార్థ్,




# మిస్టర్ బచ్చన్ సాంగ్‌పై కామెంట్స్

## - గట్టిగా సమాధానం ఇచ్చిన హరీష్ శంకర్






రవితేజ హీరోగా హరీశ్ శంకర్ 'మిస్టర్ బచ్చన్' సినిమాను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. క్యాడ్‌బరీ యాడ్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న భాగ్యశ్రీ బోర్సే ఈ చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఈ హీరోహీరోయిన్లపై చిత్రీకరించిన 'సితార్ సాంగ్' ను ప్రచారంలో భాగంగా చిత్రబృందం బుధవారం విడుదల చేసింది. సాహిత్యం బాగుందంటూ పలువురు శ్రోతలు నెట్టింట పెట్టిన పోస్ట్‌లపై శంకర్ స్పందిస్తూ వారికి థ్యాంక్స్ చెప్పారు. మరోవైపు, రవితేజ, భాగ్యశ్రీల మధ్య వయసు వ్యత్యాసాన్ని హైలైట్ చేస్తూ.. ఫిల్మ్‌మేకర్స్ హీరోయిన్ల ఎక్స్‌పోజింగ్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారు. అందుకే ఈ పాటలో ఆమె ఫేస్‌ని చూపించే ప్రయత్నం చేయలేదు అని ఒకరు కామెంట్ చేశారు. దానిపై హరీశ్ స్పందించారు. మీరు కనుగొన్న దానికి కంగ్రాట్స్. మీరు నోబెల్ ప్రైజ్‌కు అప్లై చేస్తే బాగుంటుంది. ఇలానే మీ పని కొనసాగించండి. మేం స్వాగతిస్తాం అని వ్యంగ్యంగా పేర్కొన్నారు. మిక్కీ జె.మేయర్ స్వరాలు సమకూర్చిన ఈ పాట యూట్యూబ్‌లో మంచి వ్యూస్ సొంతం చేసుకుంది. రవితేజ-హరీశ్ కాంబోలో ఇంతకుముందు 'షాక్', 'మిరపకాయ్' చిత్రాలొచ్చిన సంగతి తెలిసిందే.

# తంగలాన్ ట్రైలర్ విడుదల

## - ఆసక్తి రేకెత్తిస్తున్న పోరాటాలు



విక్రమ్ కథానాయకుడిగా పా.రంజిత్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న పీరియాడిక్ యాక్షన్ చిత్రం 'తంగలాన్'. కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. మాళవిక మోహనన్, పార్వతీ తిరువోతు, పశుపతి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే బుధవారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో బ్రిటిష్ పాలనలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందించిన సంగతి తెలిసిందే. దీని కోసం అప్పటి వాతావరణాన్ని తలపించేలా ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించారు పా.రంజిత్. దాన్ని ట్రైలర్‌లో ఆసక్తికరంగా పరిచయం చేశారు. కోలార్ గనుల్లోని బంగారాన్ని వెలికి తీసేందుకు బ్రిటిష్ అధికారులు స్థానిక గిరిజనుల్ని పనిలో పెట్టుకోవడం.. అందులో ఓ గిరిజన తెగ నాయకుడిగా విక్రమ్ విభిన్నమైన లుక్‌లో కనిపించడం.. బంగారాన్ని వెలికి తీసే క్రమంలో రెండు తెగల మధ్య పోరు మొదలవడం.. ఇలా ఆద్యంతం ఆసక్తిరేకెత్తిస్తూ సాగిందీ ప్రచార చిత్రం. ఇందులో విల్లు, బరిసెలు, ఈటెలతో చేసిన యాక్షన్ సీక్వెన్స్‌లు, ఆఖర్లో బ్లాక్ పాంథర్‌తో విక్రమ్ చేసిన ÷ట్ అన్నీ అలరించాయి. 'చావుని ఎదురించే వాళ్లకు మాత్రమే ఇక్కడ జీవితం' అంటూ ట్రైలర్ ఆఖర్లో విక్రమ్ చెప్పిన డైలాగ్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమా ఆగస్టులో థియేటర్లలోకి రానున్నట్లు ప్రచారం వినిపిస్తోంది.

# రిలీజ్‌కు ముందు పుష్ప-2 సంచలనాలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ముందుగా ప్రకటించిన ప్రకారం ఆగస్టులో రావాల్సిన ఈ చిత్రాన్ని వాయిదా వేస్తూ.. డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు తెలియజేశారు. కాగా ఇప్పుడు పుష్ప 2 హిందీ వెర్షన్ నాన్ థియాట్రికల్ రైట్స్‌కు సంబంధించిన వార్త ఒకటి హాట్ టాపిక్‌గా మారింది. తమిళ నిర్మాత కేఈ జ్ఞానవేళ్ రాజా ఈ మూవీ నాన్ థియాట్రికల్ రైట్స్ రూ.260 కోట్ల భారీ మొత్తం పలికాయి. సింగిల్‌గా లేదా మల్టీ లాంగ్వేజ్ పరంగా చూసుకున్నా నాన్ థియాట్రికల్ రైట్స్ విషయంలో ఈ ఫిగర్ ఇండియన్ సినీ చరిత్రలోనే అతి పెద్దదని చెప్పారు. ఇప్పుడీ కామెంట్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాయి. ఈ మూవీకి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే మ్యూజిక్ ప్రమోషన్స్ షురూ చేసిన బన్నీ టీం.. పుష్ప పుష్ప సాంగ్ లాంచ్ చేయగా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. మరోవైపు రెండో సాంగ్ సూసేకి కూడా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, బెంగాలీ భాషల్లో నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తోపాటు వేల సంఖ్యలో రీల్స్ నెట్టింట సందడి చేస్తున్నాఇ. పుష్ప ది రూల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# వచ్చే నెలలో వస్తోన్న విజయ్ తుఫాన్

విజయ్ ఆంటోనీ నటిసున్న తాజా చిత్రం 'తుఫాన్'. ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా,



బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్ లో ఈ సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. ఆగస్టు 2న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ ఈ రోజు ప్రకటించారు. 'తనను చిన్న చూపు చూసే సమాజం భవితను మార్చిన ఓ వ్యక్తి కథ ఇది. ఓ దీవి నేపథ్యంగా సాగే ఈ సినిమా షూటింగ్ ను అండమాన్, దయ్యూ డామన్ లలో చిత్రీకరించాం. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలకు, ట్రైలర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. సినిమాకు కూడా ఇదే పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందని నమ్ముతున్నాం' అని మేకర్స్ అన్నారు. విజయ్ ఆంటోనీ, శరత్ కుమార్, సత్యరాజ్, డాలీ ధనుంజయ, మేఘా ఆకాష్, మురళీ శర్మ, పృథ్వీ అంబర్, శరణ్య పొన్వన్నన్, తలైవాసల్ విజయ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అచ్చు రాజమణి, విజయ్ ఆంటోనీ.

# మిస్టర్ బచ్చన్‌లో మరో రొమాంటిక్ సాంగ్

'మిస్టర్ బచ్చన్'గా సినీప్రియుల్ని అలరించనున్నారు రవితేజ. ఆయన కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నిర్మించింది. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. జగపతిబాబు, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ప్రచార పర్వాన్ని వేగవంతం చేస్తోంది చిత్ర బృందం.

ఇందులో భాగంగా బుధవారం ఈ చిత్ర తొలి గీతాన్ని విడుదల చేశారు. 'చిట్టిగువ్వ పిట్టలాంటి చక్కనమ్మా.. బొట్టు పెట్టి పట్టుచీర కట్టుకోమ్మా' అంటూ సాగిన ఈ మెలోడీ గీతానికి మిక్కీ జె మేయర్ స్వరాలు సమకూర్చగా.. సాహితీ సాహిత్యమందించారు. సాకేత్ కొమండూరి, సమీర భరద్వాజ్ సంయుక్తంగా ఆలపించారు. ఈ పాటలో రవితేజ, భాగ్యశ్రీ జంటగా కనిపించిన తీరు.. శేఖర్ మాస్టర్ తీర్చిదిద్దిన స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్టైలిష్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతోన్న ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. త్వరలో విడుదల తేదీ ప్రకటించనున్నారు. ఈ సినిమాకి కూర్పు: ఉజ్వల్ కులకర్ణి, ఛాయాగ్రహణం: అయనంక బోస్.



# ఆర్గానిక్ స్వీట్ల పేరుతో నకిలీ దందా

## - ఎమరాల్డ్ స్వీట్ హౌస్ బాగోతం

- ఇక్కడ స్వీట్లు చాలా ఫేమస్ అనుకున్నారు
- కానీ అధికారుల తనిఖీల్లో షాకింగ్ సీన్స్
- ఎమరాల్డ్ స్వీట్ హౌస్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు
- కెమికల్స్‌తో స్వీట్స్ తయారు చేస్తున్నట్టుగా గుర్తింపు
- కిచెన్‌లో ఎలుకలు, పందికొక్కులున్నట్టు గుర్తించిన అధికారులు
- స్వీట్ దుకాణాలపై పూర్తిస్థాయి తనిఖీలు చేయాలని ప్రజల డిమాండ్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆర్గానిక్ స్వీట్లు బియ్యం కూరగాయలు అంటూ ఎమరాల్డ్ స్వీట్ హౌస్ ప్రజలు నిలువునా మోసం చేసింది. ఆర్గానిక్ ముసుగులో ప్రజలను మోసం చేస్తూ భారీగా దండుకుంటున్న కొన్ని స్వీట్ షాప్ లపై పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు కొనసాగుతున్నాయి. చిన్న చిన్న హొటళ్లు, రెస్టారెంట్లే కాకుండా నగరంలో పేరు మోసిన, జనాధరణ ఎక్కువగా ఉన్న హొటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ షాపులపై కూడా అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో విస్తుపోయే సన్నివేశాలు వెలుగు చూస్తున్నాయి. ఆ సన్నివేశాలు చూస్తుంటే బయట తినాలంటేనే నగరవాసులు వణికిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే తాజాగా హైదరాబాద్‌లో స్వీట్స్‌కు ఎంతో ఫేమస్ అయిన ఎమరాల్డ్ స్వీట్ హౌస్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో ఇందిరాపార్క్ దగ్గరున్న ఎమరాల్డ్ స్వీట్ హౌస్ చాలా ఫేమస్. ఏ రోజైనా సరే ఈ స్వీట్ హౌస్ రద్దీగానే ఉంటుందంటే ఈ స్వీట్ హౌస్‌లోని మిఠాయిలకు ఎంత మంది అభిమానులున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎమరాల్డ్‌లోని స్వీట్స్‌కు ప్రత్యేక గుర్తింపు కూడా ఉందండోయ్. రుచికి శుచికి పెట్టింది పేరుగా ప్రచారం చేసుకునే ఈ స్వీట్ హౌస్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు జరిపిన తనిఖీల్లో విస్తుపోయే సన్నివేశాలు కనిపించటం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. ఇక్కడ స్వీట్స్ తయారీలో మోతాదుకు మించి కెమికల్స్ వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. సరైన లేబుల్స్ లేని



ముడిసరుకులతో పాటు కిచెన్ ఏరియా పూర్తిగా అపరిశుభ్రంగా ఉందని అధికారులు గుర్తించారు. అంతే కాదు కిచెన్‌లో ఎలుకలు, పందికొక్కులు కూడా ఉన్నట్టుగా అధికారులు గుర్తించారు. మరోవైపు కెమికల్స్‌తో కూడిన రంగులు కలిసిన 60 కిలోల బెల్లం, నాణ్యత లేని 3 కిలోల జీడిపప్పును అధికారులు సీజ్ చేశారు. ఫ్రిజ్‌లో రోజుల తరబడి పాలు, పెరుగు, పనీర్ లాంటి పదార్థాలు నిల్వ ఉంచినట్టు గుర్తించారు. స్వీట్ హౌస్ నుంచి శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపించారు. మరోవైపు స్వీట్ హౌస్‌కు అధికారులు నోటీసులు కూడా జారీ చేశారు.

ఇదిలా ఉంటే రాష్ట్రంలోని ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. ప్రజలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు అందించేలా హొటళ్లు, రెస్టారెంట్లు, హాస్టళ్లపై నిఘా పెంచుతోంది. హొటల్స్, రెస్టారెంట్స్, ఆహార పదార్థాల తయారీ సంస్థల యాజమాన్యాల అసోసియేషన్ ప్రతినిధులతో ఫుడ్ సేఫ్టీపై సచివాలయంలో అవగాహన సమావేశం నిర్వహించింది. ఇందుకు కొత్తగా 10 మొబైల్ ఫుడ్ ల్యాబ్స్ ను ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ మొబైల్ ల్యాబ్స్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రోజువారీగా సుమారు 200 ఫుడ్ సేఫ్టీ టెస్టులను నిర్వహించాలని నిర్ణయించింది. ఇప్పటికే ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 17 మంది ఫుడ్ సేఫ్టీ అధికారులను నియమించిన విషయం తెలిసిందే. అయితే ఇలా ప్రజలను మోసం చేస్తూ కొన్ని సంవత్సరాలుగా కెమికల్స్ స్వీట్లు ఆహార పదార్థాలను ఇస్తున్న స్వీట్ హౌస్ లు, హొటలకు ఫైన్ వేసిన తర్వాత కనీసం సంవత్సరం పాటు సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. కల్తీ ఆహారం అందిస్తున్న హొటల్ పై, టిఫిన్ సెంటర్ లపై, కర్రీ పాయింట్లపై, స్వీట్ హౌస్ లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణ డిజిపి జితేందర్ ను కలిసిన జర్నలిస్టులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కొంతమంది పోలీసు అధికారులు జర్నలిస్టులను టార్గెట్ చేస్తూ వాళ్లప దురుసుగా ప్రవర్తిస్తూ దాడులకు పాల్పడుతున్నారు. దీనిపై తెలంగాణ డిజిపి స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా నిన్న ఓయులో జరిగిన రిపోర్టర్ పై దాడి గురించి డిజిపి కి జర్నలిస్టులు వివరించారు. ఓయు పోలీసులు ఈడుకెళ్ళిన వీడియోను డిజిపి కి జర్నలిస్టులు చూపించి సీఐ వ్యవహార శైలి అస్సలు బాగాలేదని జర్నలిస్టులపై దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు దీనిపై డిజిపిసనుకులంగా స్పందించి హైదరాబాద్ సిపికి సిఫారసు చేశారు. జర్నలిస్ట్ శ్రీ చరణ్ పై దాడికి పాల్పడ్డ సిఐ రాజేందర్ పై శాఖాపరమైన చేర్యలు తీసుకోవాలంటూ కోరారు.

# 24 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- వివిధ శాఖల అధికారులతో స్పీకర్ సమీక్ష
- బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు సర్కార్ సన్నాహాలు
- ఇప్పటికే బడ్జెట్‌పై భట్టి వరుస సమీక్షలు
- బిఆర్ఎస్ నేతలు భ్రమల నుంచి బయట పడాలి:శ్రీధర్ బాబు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభ మయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం మధ్యాహ్నం వివిధ శాఖల అధికారులతో అసెంబ్లీ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్‌తో పాటు ప్రభుత్వ విప్‌లు రామచంద్ర నాయక్, ఆది శ్రీనివాస్‌తో పాటు పలువురు హాజరయ్యారు. అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ ఆర్థికాంశాల గురించి మంత్రి జూపల్లికృష్ణారావు గురువారం సమీక్షించారు. ఉదయం 11 గంటలకు సమీక్ష ప్రారంభం కాగా, సాయంత్రం వరకు కొనసాగింది. ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కానీ ఎన్ని రోజులు జరుగుతాయనే విషయంపై స్పష్టత రాలేదు. ఈ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అలాగే.. ముఖ్యమైన రైతు భరోసా పథకంపైనా కీలకమైన చర్చ జరిగే అవకాశం ఉన్నది. అసెంబ్లీలో చర్చించిన తర్వాత విధివిధానాలపై నిర్ణయానికి వస్తామని ఇది వరకే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. అలాగే, జాబ్ క్యాలెండర్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వం సమావేశాల్లో ప్రకటించే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. ఈనెల 23 న కేంద్ర బడ్జెట్ పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న సంగతి తెలిసిందే. అందులో రాష్ట్రానికి కేటాయింపులను బట్టి పూర్తి స్థాయి బడ్జెట్ ను కాంగ్రెస్ సర్కార్ ప్రవేశ పెట్టనుంది. ఈనెల 25 లేదా 26న రాష్ట్ర పూర్తి స్థాయి వార్షిక బ్జడెట్ ను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఈసారి జరిగే సమావేశాల్లో రైతు భరోసా, రైతు రుణమాఫీ లాంటి అంశాలపై వాడి వేడి చర్చ జరగనుంది. కొత్త ఆర్వోఆర్ చట్టం, తెలంగాణ చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పులపై కూడా చర్చ జరగనుంది. పలు కీలక బిల్లులు కూడా రేవంత్ సర్కార్ ప్రవేశ పెట్టనుంది. ఇంకా ఆరు గ్యారెంటీల అమలు, నిరుద్యోగుల ఆందోళన, లా అండ్ ఆర్డర్ అంశాలపై ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు అసెంబ్లీ వేదికగా ప్రశ్నించే అవకాశం ఉంది. ఇదిలావుంటే అధికారం కోల్పోయి ఏడు నెలలైనా బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇప్పటికీ భ్రమల లోకం నుంచి బయటకు రాలేక పోతున్నారని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లడం ఆపి ఓటమిని సమీక్షించుకోవాలని సూచించారు. ప్రజాక్షేత్రం లోకి వెళ్లి ప్రభుత్వ లోటుపాట్లను ఎత్తిచూపితే స్వాగతిస్తామని, నిస్పృహతో కూడిన ప్రకటనలతో తమలో ఉన్న గందరగోళాన్ని కప్పిపుచ్చుకోవడం వల్ల ప్రజాప్రయోజనం ఉండదన్నారు. రాజకీయ పార్టీల గెలుపు ఓటములను ప్రజలే నిర్ణయిస్తారన్నారు. ప్రజాభిమానం ఉన్నంతకాలమే ఏ రాజకీయ పక్షమైనా కొనసాగు తుందని చెప్పారు. ఇంత జరిగినా పార్టీ అధినేత కేసీఆర్ తీరులో ఏమాత్రం మార్పు రాలేదని విమర్శించారు. నేలమట్టమైన పార్టీని నాలుగున్నరేళ్ల తర్వాత అధికారంలోకి తీసుకొచ్చి 15 ఏళ్లు నిరాటంకంగా పరిపాలిస్తామని చెబుతున్నారని అన్నారు. ఈ వ్యాఖ్యలను తార్కికతకు దగ్గరగా లేని అందమైన ఊహ అనుకోవాలన్నారు.

# తెలంగాణలో రెచ్చిపోతున్న రేషన్ బియ్యం మాఫియా

## - పేదల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న కేటుగాళ్లు

- కోట్లు గడిస్తున్న రేషన్ మాఫియా.. నిద్రావస్థలో యంత్రాంగం
- అక్రమార్కులకు నేతల, అధికారుల అండదండలు
- టన్నుల కొద్ది బియ్యం ఇతర రాష్ట్రాలకు తరలింపు
- హైదరాబాద్ చుట్టుపక్కల రైస్ మిల్లలో పాలిష్ చేస్తున్న వైనం
- అధికారుల నిర్లక్ష్యంతో సైలెంట్ గా సాగుతున్న రేషన్ బియ్యం అక్రమ దందా
- టాస్క్ ఫోర్స్, ఎస్ బి, ఇంటెలిజెన్స్, లాండ్ అండ్ ఆర్డర్, సివిల్ సప్లై అధికారులకు తెలియదా.?
- మరి రేషన్ మాఫియాని ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారో.?





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో లో రేషన్ బియ్యం మాఫియా రెచ్చిపోతోంది. పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు కొందరు కేటుగాళ్లు. అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా తమ వ్యాపారం కొనసాగిస్తున్నారు. తక్కువ రేటుకు బియ్యాన్నికొని ఎక్కువ రేటుకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. కొంతమంది రైస్ మిల్లర్ల సహకారంతో అధికారుల కనుసైదాల్లోనే సన్న బియ్యం గా పాలిష్ చేసి యదేచ్ఛగా ఎక్కువ రేటుకు అమ్ముకుంటున్నారు. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఇస్తున్న రేషన్ లోనూ మాఫియా చేతివాటం హద్దులు దాటుతోంది. కిలో రెండు కిలోలు మిగల్చడం కాదు. బస్తాలకు బస్తాల ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలించేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. చౌక బియ్యం రుచి మరిగిన కొందరు అక్రమార్కులు అడ్డదారిలో రూ. కోట్లకు పడగలెత్తుతున్నారు.అవి పేదల ఆకలి తీర్చే బియ్యం కానీ అక్రమార్కులకు కోట్లు తెచ్చి పెడుతున్నాయి. అడ్డదారులలో వ్యాపారం చేసే కేటుగాళ్లకు వరముగా మారింది. పేదల బియ్యం రాష్ట్ర ఎల్లలు దాటిపోతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేషన్ బియ్యం తరలింపు ఓ తంతుగా మారింది. దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్న రీతిలో తెలంగాణ రాష్ట్రంలో జోరుగా సాగుతున్న రేషన్ బియ్యం మాఫియాపై "ప్రజా ప్రశ్న" తెలుగు దినపత్రిక స్పెషల్ స్టోరీ. ప్రజా సంక్షేమ పథకాలు పక్కదారి పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యాపారం ఓ మాఫియాగా మారింది. తెలంగాణ ప్రభుత్వం పేదల కోసం కొన్ని మార్పులు చేసినా ఈ అక్రమ రవాణా ఆగటం లేదు. రేషన్ బియ్యం అక్రమ రవాణా తెలంగాణ లో కొందరికి ఓ ఉపాధిగా మారింది. ఇక పోలీసులు, రెవిన్యూ, విజిలెన్స్ అధికారులు రేషన్ బియ్యం అక్రమ తరలింపు వ్యవహారం చూసి చూడనట్టు వదిలేస్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఈ రేషన్ బియ్యం మాఫియా జోరుకు కళ్లెం వేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# హైదరాబాద్‌ను నిర్లక్ష్యం చేసిన ఘనత కిషన్ రెడ్డిదే

- కేంద్రమంత్రిగా ఒక్క పనీ చేయలేక పోయారు
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):**పార్లమెంట్ సభ్యుడిగా.. కేంద్రమంత్రిగా ఉండి హైదరాబాద్ అభివృద్ధికి కిషన్‌రెడ్డి ఏం చేశారో చెప్పాలని తెలంగాణ మంత్రి పొన్న ప్రభాకర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌ను నిర్లక్ష్యం చేసినట్లుగా, అభివృద్ధి కుంటుపడినట్లుగా కిషన్‌రెడ్డి మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందన్నారు. గాంధీభవన్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. కేంద్రం హైదరాబాద్‌ను స్మార్ట్ సిటీ చేయలేదని, అమృత్ పథకం నుంచి ఒక్క రూపాయి ఇవ్వలేదని మండిపడ్డారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతోనే రాజకీయ లబ్ది కోసం హైదరాబాద్‌ను విమర్శిస్తున్నారని ఆక్షేపించారు.

'హైదరాబాద్.. చారిత్రక నగరం ఇస్తాంబుల్ వంటిది. చార్మినార్, గోల్కొండ వంటి ఆర్కియాలజీకి సంబంధించి ఎన్నో ఉన్నాయి. కేంద్ర పర్యాటక మంత్రిగా గత ఐదేళ్లలో కేంద్రం నుంచి హెరిటేజ్, టూరిజం, ఆర్కియాలజీ విభాగాల నుంచి హైదరాబాద్‌కు కిషన్‌రెడ్డి ఏం తెచ్చారు? ఒక్క రూపాయి అయినా తెచ్చారా? మేం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రం నుంచి నిధులు కావాలని అనేక సార్లు విజ్ఞప్తి చేశాం. హైదరాబాద్‌లో 151 ప్రాంతాల్లో వర్షం వచ్చినప్పుడు నీటి నిల్వలతో సమస్యలు ఏర్పడుతున్నాయి. రాజకీయాలకు అతీతంగా ఇంఛార్జి మంత్రిగా ఇక్కడి సమస్యలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నా. వీలైతే హైదరాబాద్ అభివృద్ధికి సహాయం చేయండి. భాజపాపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక నిధులు తీసుకురాలేకపోయిన కేటీఆర్.. ఇప్పుడు హైదరాబాద్ గురించి మాట్లాడుతున్నారు. ఆయన మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. భూకబ్జాలు, అక్రమ కట్టడాలతో హైదరాబాద్ ఇలా కావడానికి కారణం కేటీఆరే. మా ప్రభుత్వం వచ్చి ఆరు నెలలే అయింది. ఈ ఆరు నెలల్లో జీహెచ్‌ఎంసీ, హైదరాబాద్ కలెక్టరేట్‌లో అనేక సమీక్షలు నిర్వహిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నాం. బోనాల పండగ తర్వాత నేరుగా బస్తీల్లోకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తాం. ఎన్నికల కోడ్ కారణంగా జాప్యం జరిగితే ఉద్యోగ నియామకాలు ఏమైయ్యాయని అడిగింది ప్రతిపక్షాలే. పక్రియ ప్రారంభమైన తర్వాత అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నదీ వీళ్లే. ఈ పదేళ్లలో టెట్, డీఎస్సీ నిర్వహించనోళ్లు ఇప్పుడు నిరుద్యోగులను ఎందుకు రెచ్చగొడుతున్నారు? నిజమైన సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని విద్యార్థి సంఘాల నాయకులను కోరుతున్నా'అని మంత్రి పొన్నం తెలిపారు.

# నిరుద్యోగ యువతీ యువకుల కీ శుభవార్త

## ఆర్టీసీ కార్గో ఏజెంట్ నియమకాలకీ దరఖాస్తు స్వీకరణ

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** టి ఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ విభాగం వారి ఆధ్వర్యంలో నిరుద్యోగులకు, చిరు వ్యాపారులకు టి జి ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్స్ విభాగం వారు నామమాత్రం 10వేల రూపాయల ఫీజు తో ఏజెంట్ నియామకం జరుపుతున్నారు. దానిలో భాగంగా హయత్నగర్, చార్మినార్ డివిజన్ లో ఉన్న వివిధ డిపో పరిధిలోని ఏరియా లు మలక్ పేట్ , దిల్ షిక్ నగర్, ఆలీ కేఫ్, ఎల్బీనగర్, సాగర్ రింగ్ రోడ్ , బి.యన్.రెడ్డి, కర్మన్ ఘాట్, సంతోష్ నగర్,ఇబ్రహీంపట్నం, మిధని, చంద్రయన్ గుట్ట. ప్రాంత లలో నిరుద్యోగ యువతీ యువకుల ఇట్టి అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ కార్గో ఏజెంట్ డెవలప్మెంట్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఫోన్ నెంబర్ .7386187599, 9154298781 సంప్రదించాలని మురళి ధర్, సతీష్ ప్రకటన లొ తెలిపారు




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588